నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ఆదివారం అనుబంధం

15.06.2025

# నాన్న'అంటేనే సూపర్ హీరో



ఆదివారం అనుబంధం
15.6.2025

# చైర్మన్‌తో ముఖాముఖి

ఎయిరిండియా విమానం కూలిపో యిన ఘటనలో 269 మంది మృతి చెం దినా విమానం కాలిబూడిదైనా చెక్కు చెదరని భగవద్గీత.. అహ్మదాబాద్ ఘటనలో అద్భుతం సంగతి తెలిసిందే. అయితే విమానం కూలిపోయిన సమయంలో దాదాపు 1.25 లక్షల లీటర్ల ఇంధనం మంటలు అంటుకోవడంతో ఏకంగా వెయ్యి డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు అంచనా వేశారు. అయితే విమానంలో ఉన్న ఒక్కడు తప్ప అంతా ప్రాణాలు విడిచారు. అయితే అదే ప్రాంతంలో ఒక అద్భుతం కనిపించింది. భగవద్గీత పుస్తకం.. ఏమాత్రం చెక్కుచెదరకుండా దొరకడం ఇప్పుడు అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. దీనిపై మీరేమంటారు.

**– పి. సంధ్య రాణి, విశాఖపట్నం**

అవును సంధ్యగారూ.... హిందూ పురాణాల్లో భగవద్గీత కు ఎంతో విశిష్ఠత ఉంది. ఇప్ప టికీ కోర్టుల్లో సాక్ష్యం చెప్పే సమయంలో భగవద్గీతపై ప్రమాణం చేయిస్తారు. ఎన్నో వింతలు, విశేషాలు, విషయాలు కలిగి ఉన్న భగవద్గీత ఇప్పటివరకు ఎన్నోసార్లు ఆశ్చర్యానికి గురి చేసింది. తాజాగా గుజరాత్ అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం లో కూడా ఈ భగవద్గీతకు సంబంధించిన ఒక ఆశ్చర్యకరమైన సంఘటన చోటు చేసుకుంది. 242 మందితో అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం.. గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే కూలిన ఘటనలో ఎంతటి విధ్వంసం జరిగిందో ఫోటోలు, వీడియోల్లో చూస్తూనే ఉన్నాం. విమానం దాదాపుగా కాలిపోగా.. అది కూలిన భవనం కూడా నేలమట్టం అయింది. విమానం అప్పుడే బయల్దేరడంతో ట్యాంకు నిండా ఉన్న 1.25 లక్షల ఇంధనం బయటికి వచ్చి భారీ అగ్ని ప్రమాదం సంభవించగా.. దాదాపు ఆ సమయంలో ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

అయితే అక్కడే ఒక ఆశ్చర్యకరమైన దృశ్యం వెలుగులోకి వచ్చింది. విమాన ప్రయాణికులు, సిబ్బంది, పైలట్లు, మెడికల్ కాలేజీ క్యాంటీన్లోని విద్యార్థులు సహా మొ-త్తం 269 మంది ప్రాణాలు కోల్పోయిన అదే ప్రాంతంలో చెక్కుచెదరకుండా ఉన్న ఒక భగవద్గీత ప్రతి లభించడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. అతి భారీ అగ్ని ప్రమాదం, తీవ్రమైన వేడి ఉన్నప్పటికీ.. ఈ పవిత్ర గ్రంథం ఏమాత్రం పాడవకుండా ఉండటం విశేషం. అయితే అక్కడ సహాయక చర్యలు అందిస్తున్న సిబ్బంది ఆ భగవద్గీత పుస్తకాన్ని ఆ విమాన శిథిలాల నుంచి బయటికి తీసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తెగ వైరల్ అవుతోంది.

న్యూమరాలజీ %-% సంఖ్యా శాస్త్రం.. దీన్ని చాలామంది నమ్ముతారు. ముఖ్యంగా రాజకీయ నాయకుల్లో ఈ న్యూమరాలజీపై ఇంకా ఎక్కువ విశ్వాసం ఉంటుంది. ఫలానా తేదీన నామినేషన్ వేయాలి, ఫలానా టైమ్ లోనే నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయాలి.. ఫలానా ముహూర్తంలో ప్రమాణ స్వీకారం చేయాలి.. ఇలా రకరకాల లెక్కలు వేసుకుంటారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో చనిపోయిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీకి కూడా ఇలాంటి ఓ సెంటిమెంట్ ఉంది. ఆయన లక్కీ నెంబర్ 1206. అయితే అదే లక్కీ నెంబర్ ఆయన మరణాన్ని కూడా నిర్దేశించిందని తెలిస్తేనే వళ్లు జలదరిస్తోంది. ఎన్నో ఏళ్లుగా ఆ లక్కీ నెంబర్ ని విశ్వసిస్తూ వచ్చిన విజయ్ రూపానీ.. చివరకు అదే నెంబర్ గల తేదీన అకాల మరణం చెందారు. దీని మీద మీరేమంటారు?

**– జి.మృత్యుంజయనాయుడు, సికింద్రాబాద్**

అవును ... మీరన్న సెంటిమెంట్ మరోమారు వాస్తవమై కనిపిస్తోంది మృత్యుంజయ గారూ... విజయ్ రూపానీ లక్కీ నెంబర్ 1206. ఆయన బైక్ కి, కారుకి కూడా అదే నెంబర్ ఉంటుంది. ఇతరత్రా కొన్ని విషయాల్లో కూడా ఆయన 1206ని ఎక్కువగా నమ్ముతారు. కానీ విధి ఎంత విచిత్రమైందో కదా. ఆ లక్కీ నెంబర్ గల తేదీనే ఆయన చనిపోవడం ఆశ్చర్యం. జూన్ 12వతేదీ అంటే 6 వ నెల 12 తేదీ.. అలా అది 1206 అయింది. అదే రోజు ఆయన చనిపోతాడని ఎవరూ ఊహించి ఉండరు. ఆ మాటకొస్తే ఈ అకాల మరణాన్ని ఎవరు మాత్రం ఊహిస్తారు చెప్పండి. విమాన ప్రమాదం, అది కూడా సరిగ్గా 1206న జరగడం విజయ్ రూపానీ విషయంలో విధి విచిత్రమనే చెప్పాలి. మాజీ సీఎం విజయ్ రూపానీ అదృష్ట సంఖ్యే ఆయనకు దురదృష్ట సంఖ్యగా మారిందని అంటున్నారు. ఇక్కడ ఇంకో విచిత్రం కూడా ఉంది. డ్రీమ్ లైనర్ ఫ్లైట్ లో విజయ్ రూపానీ సీట్ నెంబర్ 12. ఇది కూడా ఆయన లక్కీ నెంబర్ లో భాగమే. 11వ సీట్ లో ఉన్న వ్యక్తి మృత్యుంజయుడుగా విమానం నుంచి బయటకు రాగా, విజయ్ రూపానీ చనిపోవడం దురదృష్టకరం. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రమాదంలో మృతి చెందిన వారు, చివరి నిమిషంలో ప్రయాణం రద్దు చేసుకోవడం, ఇతరత్రా కారణాలవల్ల బతికిపోయిన కుటుంబాల గురించి వార్తలు వైరల్ అవుతున్నాయి. అదే సమయంలో విజయ్ రూపానీ గురించి కూడా చర్చ నడుస్తోంది. ఆయన లక్కీ నెంబర్ 1206 అని, ఆయనకు అదే నెంబర్ తో బైక్, కార్ ఉన్నాయని.. వాటి ఫొటోలను కూడా పోస్ట్ చేస్తున్నారు నెటిజన్లు.



**నూకారపు సూర్య ప్రకాశరావు**
చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక

## లెజెండ్

# ఉదార జాతీయ వాది... మితవాది గోఖలే



స్వాతంత్ర్య సమరంలో తెరముందు కనిపించి, పోరాట యోధులుగా, త్యాగ ధనులుగా, ప్రజా నాయకులుగా చరిత్ర పుటలకు ఎక్కిన వారు కొందరైతే, సమర నేపథ్యంలో తెర వెనుక నిశ్శబ్దంగా కార్యకలాపాలు సాగించిన వారెందరో. లక్ష్యం ఒకటే స్వాతంత్ర్య సాధన. మార్గాలు, కార్యాచరణ మార్గాలు వేరు.

స్వాతంత్ర్య సమరంలో నిరంతరం కదలాడుతూ, గాంధీజీ, నేతాజీ, తిలక్, లాలాలజపతి రాయ్, టంగుటూరి ప్రకాశం లాంటి యోధులు ముందు వరుసలో ఉంటే, నిశ్శబ్దంగా, నిర్మాణాత్మకంగా, ఆచరణాత్మకంగా ఉద్యమాలకు ఊపిరిపోసి, లక్ష్య సాధనలో తమ జీవితాల్ని జాతికి ధారపోసి, తెర వెనుక నిలిచిన వారెందరో... అలాంటి తెర వెనుక కార్యసాధకులలో అగ్రగణ్యులు గోపాలకృష్ణ గోఖలే.

ఆయన ఆంగ్లంలో నిష్ణాతుడవడమే మాకుండా పాశ్చాత్య రాజకీయాలను అవగాహన చేసుకున్నారు. పాశ్చాత్య తత్వ శాస్త్రాన్నీ ఆకళింపు చేసుకున్నారు.

భారతీయ, పాశ్చాత్య సంస్కృతుల మధ్య సమన్వయకర్తగా నిలిచిన గోపాలకృష్ణ గోఖలేను అటు శ్వేత జాతి పాలకులు, ఇటు దేశీయ అధిక సంఖ్యాక నేతలు విశ్వసించారు. అలాంటి భిన్న వ్యక్తిత్వ కారణంగానే గాంధీ,
ముహమ్మద్ అలీజిన్నా లాంటి వారిని ఆకట్టుకొని, వారిని తమ రాజకీయ 'గురువు' గా భావించేలా చేసింది.

గోపాలకృష్ణ గోఖలే (మే 9, 1866 – ఫిబ్రవరి 19, 1915) మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని కోట్లుక్‌లో 1886 మే 9న ఒక సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.

విశ్వవిద్యాలయ స్థాయి విద్యను అభ్యసించిన తొలితరం భారతీయులలో ఆయన ఒకరు. జస్టిస్ రణడే శిష్యరికంలో భారతీయ అర్ధశాస్త్రాన్ని అభ్యసించి, పూనాలోని ఫెర్గూసన్ కళాశాలలో చరిత్ర, రాజకీయార్థ శాస్త్ర ఆచార్యునిగా చేరారు. తరువాత ఆ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యారు. ఆ సమయంలోనే ఆయన పదవికి రాజీనామా చేసి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు.

1900 సంవత్సరంలో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన గోఖలేకి అక్కడ ఫిరోజ్‌షా మెహతా సహచర్యం లభించింది. 1902 లో వైస్రాయ్ కౌన్సిల్ సభ్యులయ్యారు. ఆ సమయంలో అస్తవ్యస్తతమై ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ గురించి గోఖలే ఉపన్యసించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఆయనలోని ఆర్థిక వేత్తను ప్రపంచానికి పరిచయం చేసింది. 1905 లో బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో అధ్యక్షుడిగా ఎన్నికైనపుడు గోఖలే చేసిన ప్రసంగం నేటికీ అత్యుత్తమ ప్రసంగాలలో ఒకటిగా కీర్తించ బడుతోంది. 1902 నుంచి 1915లో మరణించే వరకు భారత శాసన మండలి సభ్యుడిగా ఉన్నారు. గొప్ప విద్యావేత్తగాను, పార్లమెంటేరియన్ గాను ఘనమైన చరిత్ర ఉంది. 1905లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ఏర్పాటుచేశాడు. బ్రిటీష్ వారి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించ కున్ననూ భారతీయులలో జాతీయతా భావాన్ని పెంపొందించ డానికి విశేష కృషిచేశారు.

విదేశాలలో వున్న భారతీయుల హక్కుల సాధన పట్ల శ్రద్ద క్రమంలో, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన గాంధీ పరిచయం అయ్యారు. అలా వారి పరిచయం గురుశిష్యుల బంధంగా అభివృద్ధి చెందింది.

భారతదేశంలో రాజ్యాంగ సంస్కరణల ప్రక్రియకు ఊతం అందించిన మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ చట్ట రూపకల్పనలో, బెంగాల్ విభజన జరిగిన సందర్భంలో, భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలో, బ్రిటిష్ ఇండియా చరిత్రలో గోఖలే పాత్ర ఎన్నదగినది.

(1905) కాశీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక సభలలో విదేశీ వస్తు బహిష్కరణ వంటి కీలక నిర్ణయం తీసుకున్న సభలకు అధ్యక్షునిగా గోఖలే ఉండడం గమనార్హం. బ్రిటిష్ పాలనకు విధేయత చూపిస్తూ దేశ వ్యవహారాలను నడిపించడంలో ఆయన మితవాదిగా ముద్ర వేసుకున్న నేపథ్యం. సైద్ధాంతిక భేదాలు ఉన్నా, గోఖలే తన ప్రత్యర్థులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించారు.

బొంబాయిలో, గోఖలే... బ్రిటిష్ ప్రభుత్వ కఠినమైన భూ ఆదాయ విధానాలను వ్యతిరేకించారు. ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను సమర్థించారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడటానికి వెనకాడలేదు.

గోఖలే సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ని స్థాపించారు. గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ (గోఖలే ఇన్‌స్టిట్యూట్ అనే పేరుతో ప్రసిద్ధి). భారత్ లో ప్రాచీన ఆర్థికశాస్త్ర విద్యాలయం. ఇది మహారాష్ట్ర పుణె లోని జింఖానా ప్రాంతంలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారి ఆర్థిక సహాయముతో స్థాపించబడిన విద్యాలయం. నేటికినీ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారే ఈ విద్యాలయానికి ట్రస్టీలు.

గోఖలే పిలుపు మేరకే గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికాను వీడి శాశ్వతంగా భారత దేశానికి వచ్చారు. పలువురిని ప్రభావితం చేసిన గోపాల కృష్ణ గోఖలే గాంధీజీ వచ్చిన దాదాపు నెల రోజులకే ఫిబ్రవరి 19, 1915న గోఖలే తుదిశ్వాస విడిచారు.

**– రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

పాఠకుల లేఖలు



## ముఖచిత్ర కథనం

సాగర గర్భంలో జరుగుతున్న విధ్వంసం గురించి విపులంగా ఈ ఆదివారం అందించిన వ్యాసం బాగుంది. వివరణలతో కూడిన వ్యాసం ప్రచురించి తెలియని ఎన్నో విషయాలు తెలిపారు. రచయితకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**
**– లింగమనేని రాజేష్, అనపర్తి**
**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

## సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**
**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

## బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**
**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

నవకవిత్వం

## మట్టి రేణువు



మట్టి రేణువు అనుకొని
ప్రపంచం నిన్ను తీసిపడేయచ్చు
మట్టి రేణువు ఒకనాడు అమ్ముడుపోతుంది
ఒకనాడు నువ్వు చెప్పింది
వేదంగా ప్రపంచం భావిస్తుంది
నీ గీతం వేరేవారు ఆలపిస్తారు
నీ గుర్తులు ప్రపంచం మోస్తూఉంటుంది
నువ్వు వెళ్లేదారిలో ముళ్లకంపలు
నీ మనసులో భాథ ప్రకంపనలు
ఒకనాడు వదిలివేసినవారు
నీ చెంతకు చేరతారు
ప్రవాహం ఎక్కడ ఆగిపోదు
నీవే ఒక ప్రవాహంలా మారిపో
అందరిని కలుపుకొని ముందుకుపో
ఈ బంధాలు తెగిపోనీయకు
పూల దండలో దారం తెగిపోనీయకు
చీకటి నిలిచిఉంటుంది కొంతసేపు
సూర్యోదయం చీకటిని
పారద్రోలుతూఉంటుంది
ఇదే వెలుగు నీడల వేదం
ఇదే జీవిత సత్యం

**అరుణ డేనియల్, బెంగళూరు**

## మార్పు ఒక్కటే శాశ్వతం





కాలం క్షణాలు యుగాలుగా
పగలూ రాత్రులుగా
నిరాటంకంగా కదులుతూనే ఉంటుంది
సృష్టిలో శాశ్వతం మార్పు ఒక్కటే!
ఎన్నో మార్పులు
కొన్ని గాయాలు చేస్తాయి
మరికొన్ని గెలుపు గేయాలవుతాయి
కలత చెందకు కలను వీడకు!
సృష్టించే వాడివి నీవు కానపుడు
నీకు ప్రాప్తించిందే మహా ప్రసాదం
నీకెంత చెందాలో నీచేతిలో లేదు
అందని చెందని వాటికై చింత వొద్దు!
కుప్పెడు లో చేయి పెట్టి తీస్తే
నీకు వచ్చేది గుప్పెడే కుప్పెడు కాదు
బాధలు లేని బ్రతుకు ఉంటుందా
ఈత రాకుండా చేప బ్రతుకుతుందా!
ప్రతి మార్పులో ఉంటుంది ఓ కొత్త
ఆరాటమే కాదు పోరాటమూ కావాలి
ఓర్పు నేర్పు ఉంటే
విజయం నీ దరి చేరుతుంది!
ప్రకృతిలో ప్రతిదీ ఓ ఏర్పాటు
ఆటా ఉంటుంది వేటా ఉంటుంది
పులికి ఆట, జింకకు వేట
తినాలని పులికి బ్రతుకాలని జింకకు!
అలా అని
పులి సంతతి పెరగలేదు అంతగా
జింక జాతి అంతరించలేదు
రెండూ ఉండేవి అదే అడవి!
గాయాలు చేసిన కాలమే
మానే లేపనం పూస్తుంది!
రోదిస్తూ ఉంటే గతంలోనే ఉంటావు
శోధిస్తే భవిష్యత్తును చూస్తావు!
నెలవంకను చూసి బెంగపడుతే ఎలా?
పక్షమయితే
నిండు చంద్రుడు పండుగే కదా!

**జగ్గయ్య.జి 9849525802**




ఫన్‌చ్
నారు



సూర్య
www.suryaa.com
15.6.2025
ఆదివారం అనుబంధం

# బుడత



## బాలల కథ



అనగనగా ఒక ఊరిలో లల్లి అనే ఒక చురుకైన, ఆరుబయట తిరగడానికి ఇష్టపడే పాప ఉండేది. లల్లి కి బడి నుండి ఇంటికి రాగానే పుస్తకాలు పక్కన పడేసి, పెరట్లోకి పరుగెత్తడం అలవాటు. అక్కడ, తను గంటల తరబడి మేఘాలను చూస్తూ కూర్చునేది %-% అవి ఏనుగుల్లా, కుందేళ్ళలా, పెద్ద కోటల్లా మారిపోతుంటే భలే సంబరపడేది. పూల మీద వాలే రంగురంగుల సీతాకోక చిలుకలను, నేల, గోడల మీద బారులు తీరిన చీమల దండును చాలా శ్రద్ధగా, ఆసక్తిగా గమనించేది. పక్షుల కిలకిలరావాలు వింటూ మైమరచిపోయేది.

లల్లి కి రాజు అనే ఒక అన్నయ్య ఉండేవాడు. రాజు ఎప్పుడూ చదువుకోవడం, లెక్కలు చేయడం, లేదా ఏదో ఒక "పనికొచ్చే" పనిలో నిమగ్నమై ఉండేవాడు. లల్లిని అలా పెరట్లో కాలక్షేపం చేస్తూ చూసినప్పుడల్లా, "లల్లీ, ఎప్పుడూ ఇలా పిచ్చి పనులు చేస్తూ సమయం వృధా చేస్తావేంటి? రా, హెూంవర్క్ చెయ్యి, లేదా ఏదైనా చదువుకో," అని మందలించే వాడు

లల్లికి కొంచెం బాధగా అనిపించేది, "నేను సమయం వృధా చేస్తున్నానా?" అని అనుకునేది. కానీ ఆ పనులు చేస్తున్నప్పుడు తనకెంతో చెప్పలేనంత ఆనందంగా, ప్రశాంతంగా ఉండేది. అందుకే ఆమె అలవాట్లు మాన లేకపోయేది.

# ఆనందంగా గడిపిన సమయం వృధా కాదు

ఒకరోజు ఆదివారం, వాళ్ళ నాన్నగారు రాజుకి ఒక ముఖ్యమైన సైన్స్ ప్రాజెక్ట్ కోసం కొన్ని అరుదైన, చిన్న చిన్న పరికరాలున్న పెట్టెను ఇచ్చి, "జాగ్రత్త రాజు, ఇవి చాలా సున్నితమైనవి, పోగొట్టకు. ప్రాజెక్టు అయ్యాక తిరిగి ఇచ్చేయాలి," అని చెప్పారు. రాజు సరేనని ఆ పెట్టెను తన గదిలో బల్ల మీద పెట్టుకున్నాడు.

కాసేపటికి రాజు స్నేహితులతో ఆడుకోవడానికి బయటకు వెళ్ళిపోయాడు. సాయంత్రం తిరిగి వచ్చి చూస్తే, బల్ల మీద పెట్టె లేదు! రాజు గుండెల్లో రాయి పడింది. "అయ్యో, నాన్నగారి పెట్టె ఏది?" అని కంగారు పడ్డాడు. ఇల్లంతా వెతికాడు. అమ్మ, నాన్న కూడా వెతికారు. ఎక్కడా కనిపించలేదు. రాజు ఏడుపు ముఖం పెట్టాడు. నాన్నగారు కోప్పడతారని చాలా భయపడ్డాడు.

ఇదంతా చూస్తున్న లల్లి, పెరట్లోని తనకిష్టమైన మామిడి చెట్టు కింద కూర్చుని, ఏదో దీర్ఘంగా ఆలోచిస్తోంది. అప్పుడు తనకో విషయం గుర్తొచ్చింది! పరుగెత్తుకుంటూ ఇంట్లోకి వచ్చింది.


"అన్నయ్యా!" అని గట్టిగా అరిచింది. "మధ్యాహ్నం నువ్వు బయటకు వెళ్లిన కాసేపటికి, మన పక్కింటి పిల్లి చల్లగా మన ఇంట్లోకి వచ్చింది. అది నీ గదిలోకి వెళ్లడం నేను చూశాను. బహుశా ఆ పెట్టె తో ఆడుకుని, ఎక్కడైనా దాచిందేమో!"


అందరూ ఆశ్చర్యపోయారు. వెంటనే పక్కింటి వాళ్ళని అడిగి, వాళ్ళ పిల్లి సాధారణంగా వస్తువులను ఎక్కడ దాస్తుందో కనుక్కున్నారు. వాళ్ళ పిల్లికి పాత బట్టల కింద, సోఫా వెనుక చిన్న చిన్న వస్తువులు దాచే అలవాటుందట. అందరూ కలిసి వెతకగా, రాజు వాళ్ళ పాత అటక మీద ఉన్న ఒక పాత దుప్పటి కింద ఆ పరికరాల పెట్టె భద్రంగా దొరికింది!

రాజు ఊపిరి పీల్చుకున్నాడు. లల్లి వైపు తిరిగి, కళ్ళనీళ్ళతో, "క్షమించు లల్లీ. నువ్వు ఎప్పుడూ పనికిరాని పనులు చేస్తూ సమయం వృధా చేస్తున్నావని తిట్టాను. కానీ ఈ రోజు, నువ్వు అలా ప్రశాంతంగా కూర్చుని చుట్టూ ఉన్నవాటిని గమనించడం వల్లే నా పెట్టె దొరికింది. నువ్వు ఆ పిల్లిని చూడకపోయి ఉంటే, నా పరిస్థితి ఏమయ్యేదో! చాలా థాంక్స్!" అన్నాడు.లి లి

వాళ్ళ నాన్నగారు నవ్వి, లల్లి తల నిమురుతూ, "చూశావా రాజు, లల్లి ఆడుకుంటూ, ప్రకృతిని గమనిస్తూ గడిపిన సమయం వృధా కాలేదు. తను ఆనందంగా గడిపిన ఆ సమయమే ఈ రోజు మనకు సహాయపడింది. నిజానికి, మనం దేన్నైతే మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తూ చేస్తామో, ఆ సమయం ఎప్పటికీ వృధా కాదు. అది మనకు తెలియకుండానే మనల్ని చాలా విషయాలు నేర్చుకునేలా చేస్తుంది, మనల్ని మరింత సృజనాత్మకంగా మారుస్తుంది," అన్నారు.

**మండా వెంకట అప్పారావు ,(9347589272)**







ఆదివారం అనుబంధం
సూర్య
www.suryaa.com
15.6.2025

# "నాన్నకు ప్రేమతో..."



'విడదల సాంబశివరావు గారు' ఈ పేరు వింటే పుడమి తల్లి ఆనందంతో పులకరించిపోతుంది. పచ్చని పంట పొలాలు సైతం తమ కొమ్మలు, రెమ్మలతో పిల్లగాలుల్ని మరింత స్వచ్ఛందంగా ప్రసరింపజేస్తాయి. గాన కోకిల కోయిలమ్మ తన కుహూ కుహూ రాగాల్ని మరింత అందంగా విరబూయిస్తుంది. పక్షులు తమ కిలకిల రావములతో ఆనందాన్ని వ్యక్తం చేస్తాయి. ఎక్కడో ముడుచుకొని ఉన్న నాట్య మయూరి నెమలి సైతం పురివిప్పి సోయగాలు పోతూ నాట్యం చేస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తుంది. పూలచెట్లు సైతం సుగంధ పరిమళాల్ని వెదజల్లుతాయి. కాంతులీనే నక్షత్రాలు సైతం వేయి వెలుగుల కాంతుల్ని విరజిమ్ముతూ అందమైన మామ చందమామతో పోటీ పడుతూ తమ జిలుగు వెలుగులతో రాత్రిని కూడా పగలుగా మలుస్తాయి. ఇలా ప్రకృతిని, పంచభూతాల్ని సైతం పులకరింపజేస్తూ, బంగారు కాంతులు వెదజల్లుతూ కళా రంగము, రచనలు, సేవాభావము ఈ త్రిమూర్తుల్ని(కళల్ని) ఊపిరిగా నింపుకొని గగనతలంనుండి భూమాత పొత్తిళ్ళలో ఒదిగిన దేవపుత్రుడు, మానవతావాది, భారత మాత ముద్దుబిడ్డ మన విడుదల సాంబశివరావు గారు. మానవతకు మకటమిడిన ఈ ప్రజ్ఞాశాలి ఉమ్మడి గుంటూరు జిల్లాకే తలమానికమైన చిలకలూరిపేటలోని పురుషోత్తమ పట్టణంలో విడదల రాములు, సీతమ్మ పుణ్య దంపతుల ఇంట తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డగా జన్మించారు.

వీరు చిన్నతనం నుంచి ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా చురుగ్గా ఉండేవారు. ఈ సరస్వతీమాత వరాల పుత్రుడు హైస్కూల్ విద్యను పురుషోత్తమ పట్టణంలో చదివారు. చదువులో కూడా ఎప్పుడూ క్లాసులో ఫస్ట్ వస్తుండేవారు. ఆ తరువాత బి. ఎస్.సి. తెనాలి వి.ఎస్.ఆర్. కాలేజీలో అభ్యసించి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. సాంబశివరావు గారు చిన్నతనం నుంచి నటనపై మక్కువ చూపేవారు. స్కూల్లో చదువుతున్నప్పటి నుంచే చిన్న చిన్న నాటకాలు వేసేవారు. 16 సంవత్సరాల వయసులోనే "బాలచంద్రుడు" ఏకపాత్రాభినయం వేసి ప్రేక్షకులందరిచేత సెహబాష్ అనిపించుకున్నారు. 18 సంవత్సరాల అతి చిన్న వయసులోనే ప్రముఖ ఆంగ్ల రచయిత 'షేక్స్పియర్' రాసిన "జూలియస్ సీజర్" నాటకంలో ఉత్తమోత్తమమైన 'మార్క్ ఆంటోనీ' పాత్రను న్యూఢిల్లీలో రవీంద్ర భవన్ లో వేసి ప్రేక్షకుల నీరాజనాలందుకోవడమే కాకుండా ఈ పాత్ర విడుద వారి నట జీవితంలో ఓ మైలురాయిగా నిలిచిపోయింది.

ఇంకా ప్రముఖ రచయితలు, వర్ధమాన రచయితలు రాసిన నాటికలలో "ధ్వంస రచన" నాటిక రాజమండ్రిలో జరిగిన నంది నాటకోత్సవాలలో ఉత్తమ ప్రదర్శనగా ఎంపికై 'బంగారు నంది'ని కైవసం చేసుకుంది. ఇదే నాటిక మద్రాసులో నిర్వహించిన ఉగాది నాటికల కళాపరిషత్తులో వీరి పాత్రకు "గోల్డ్ మెడల్" పొందారు. ఇదే నాటికని రాజమండ్రి కళావాహిని సంస్థలో ప్రదర్శించి ఉత్తమ నటుడు పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు. ఇలా విడదలవారు "బాలచంద్రుడు, సికిందర్, బజంత్రీలు, మంచుతెర, సమిద, మృగయా వినోదం, జాతి స్మరామి, ఏరువాక, హాచ్ హాస్య నాటిక, ధ్వంస రచన"... లాంటి ఎన్నో నాటికల్లో నటించి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. విడుదల వారు కూడా 'పుణ్యభూమి, తలారి తీర్పు' లాంటి అనేక నాటికలు రాసి నటించారు. వీరి సహ ధర్మచారిణి పేరు కోటేశ్వరమ్మ గారు. ఈమె విడుదల వారి సహ ధర్మచారిణిగా, ఇంటి కోడలుగా అడుగుపెట్టి సాంబశివరావు గారిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ అడుగడుగునా విజయ ఢంకా మ్రోగిస్తున్నారు. అందుకే కడు రమణీయం, కమనీయం మన విడుదల వారి ప్రతిభా పాటవాలు. వీరికి ముగ్గురు పిల్లలు కమలేంద్ర, శిఖేంద్రనాద్, సాయి ధనలక్ష్మి నిహారిక. నేను వీరి దత్తపుత్రికని. పిల్లలందరూ కూడా ఉన్నత పదవునలంకరించి తండ్రికి తగ్గ బిడ్డలుగా భాసిల్లుతున్నారు.

టీవీ, సినీ రంగం:- టీవీలో "మట్టి మనిషి" సీరియల్ లో అక్కినేని నాగేశ్వరరావు గారికి వియ్యంకుడిగా, బావమరిదిగా అద్భుతమైన పాత్రలో 52 ఎపిసోడ్స్ లో నటించారు. "శ్రీకారం" టీవీ సీరియల్ లో హీరోయిన్ యమునకు తండ్రిగా, స్వాతంత్ర సమరయోధుడిగా నటించి ప్రేక్షకుల నిరాజనాలు అందుకున్నారు. ఈటీవీలో "రావోయి చందమామ" సీరియల్ లో ఓ గొప్ప ఉత్తమమైన పాత్రను పోషించారు. ఇంకా అనేక చానల్స్ లోని సీరియల్స్ లో ప్రముఖ పాత్రలు పోషించారు. ఈ బహుముఖప్రజ్ఞాశాలి సినీ వినీలాకాశంలో కూడా ఆరంగేట్రం చేసి అనేక సినిమాల్లో నటించారు. ఆర్.నారాయణమూర్తి గారి దర్శకత్వంలో వచ్చిన 'ఊరు మనదిరా' చిత్రంలో తెలంగాణ రైతుగా ముఖ్యమైన పాత్ర పోషించి రైతుగా ఆ పాత్రకే వన్నెతెచ్చారు. 'అమృత' సినిమాలో ప్రముఖ పాత్ర పోషించారు. అలాగే 'దొంగోడు, సేవకుడు, జై' సినిమాల్లో ప్రముఖ పాత్రలు పోషించారు. ఇంకా ప్రముఖ కథానాయకుడు ఆర్కే సురేష్ తో కలిసి 'శివలింగాపురం' చిత్రంలో ఉదాత్తమైన పాత్రలో నటించారు.



రచయితగా:- రచయితగా కూడా వీరు చిన్నతనం నుంచి సాహితీ మాత వరాల పుత్రునిగా కొనియాడబడ్డారు. స్కూల్లో చదివే రోజుల్లోనే వీరికి రచనలపై మక్కువ ఉండేది. అలాగే ప్రముఖులు రాసిన పుస్తకాలను కూడా ఎంతో ఓపికగా చదివేవారు. వీరికి సాహిత్యంపై ఉన్న మక్కువను గమనించిన ఉపాధ్యాయులు రచనలు చేయవలసిందిగా ప్రోత్సహించారు. దీంతో గురుగుల ప్రోత్సాహంతో కవితలు, చిన్న చిన్న కథలు రాయడం మొదలుపెట్టారు. కాలేజీ వార్షికోత్సవాలకి కూడా అనేక నాటికలు రాశారు. వీరి రచనలన్నీ బంధాలు అనుబంధాలకి ప్రతీకలుగా జీవన దర్పణంలా, పల్లెటూరి వాతావరణం, రైతన్నల ఈతి బాధలు ఇలా అన్నింటిని ఔపోసన పట్టి తన రచనలకే వన్నె తెచ్చారు. "ఆత్మబంధం, బంధగీ, బంగారు తల్లి, గమ్యం, అనగనగా ఓ రోజు, కలియుగ కాలుష్యం, మాతృవనం, ప్రేమ బంధం, రాధకు నీవే ప్రాణం, కృషి రత్నం" లాంటి ఎన్నో, మరెన్నో కథలు అనేక ప్రముఖ పత్రికలలో ప్రచురితమయ్యాయి. వీటన్నింటినీ కలిపి బందగీ పేరుతో ఓ కథల సంపుటిని కూడా ఆవిష్కరించారు.

ఇంకా కవితలు అయితే సామాజిక వెలుగులతో, మానవతా విలువలతో, కుటుంబ విలువలతో, ప్రకృతి మాత అందచందాలతో, పచ్చని పంట పొలాల అందాలతో, వెన్నెల పిండారబోసిన చందాన ఇలా అనేక రచనలు పాఠకుల్ని అలరిస్తాయి. "చెరిగిపోని జ్ఞాపకం, విశ్వశాంతి ఎజెండా కావాలి జెండా, గుండె లోతుల్లో ఓ జ్ఞాపకం, నమో భారతీయుడా, గుండె గుడిలో దేవత, సెల్ఫీ మరణం, అశ్రు నీరాజనం, హృదయాలాపన" లాంటి ఎన్నో కవితలు అద్దంలో ప్రతిబింబంలా పాఠకుల మదిని దోచుకున్నాయి

ప్రస్తుతం వీరు "నవమల్లెతీగ" మాస పత్రికలో "ప్రేమలేఖలు" అనే సరికొత్త సీరియల్ ని రాస్తున్నారు. ఈ సీరియల్ ద్వారా ప్రేమలోని మాధుర్యాన్ని తెలియజేస్తూ, ప్రేమామృత ధారలు కురిపిస్తూ, ప్రేమైక జీవన సౌందర్యానికి చక్కని భాష్యం చెబుతున్నారు. అలాగే సాహితీకరణం మాసపత్రికలో "అక్షరాంజలి" అనే ఆధ్యాత్మిక సీరియల్ ని రాస్తున్నారు. ఈ సీరియల్ ని చదువుతుంటే విడదల వారు భగవంతుడితో ప్రత్యక్షంగా మాట్లాడుతున్న అనుభూతి కలుగుతుంది. భగవంతునికి, భక్తునికి మధ్య ఉన్న అనుసంధానాన్ని కూడా తెలియజేసే చక్కని ఆధ్యాత్మిక సీరియల్.

సమాజ సేవలో :- సమాజ సేవా కార్యక్రమాల్లో కూడా విడుదలవారు అందవేసిన చేయి. 1993లో విడుదల నిహారిక ఫౌండేషన్ను స్థాపించి ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఎన్నో సేవలు అందిస్తున్నారు. ఈ బడుగు బలహీన బడుగు బలహీన వర్గాలకు వృద్ధులకు, నిరుపేద విద్యార్థులకు, ఫుట్పాత్ మీద నివసించే ఎంతోమంది పేదలకు, సాహితీ-కళా రంగాలకు నిర్విరామంగా సేవలందిస్తున్నారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు వందల సంఖ్యలో సైకిళ్ళు పంపిణీ చేశారు, పుస్తకాలు అందజేశారు. వృద్ధులకు వస్త్రాలు, మందుల ఖర్చులు, ఫలాలు, ఆహార పదార్థాలు అందిస్తున్నారు అన్నదాన కార్యక్రమాలు అయితే లెక్కకు మిన్నగా చేస్తున్నారు. అనేకమంది నిరుపేదలకు వస్త్రదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ద్వారా కూడా ఎన్నో సేవలు అందించారు. ఈ సంస్థ ద్వారా "పాల్ హారీష్ షిప్" అనే చక్కని హోదా చక్కని హోదాని కూడా కైవశం చేసుకున్నారు.

ఈ ఆరడుగుల ఆజానుబాహుడు, స్ఫురద్రూపి, అందానికి మారుపేరు, బహుముఖ ప్రజ్ఞాశాలిగా భాశిల్లుతు 57 సంవత్సరాల కళారంగ జీవితం నటుడిగా రంగస్థలంపై, బుల్లితెర, వెండితెరపై అందించిన సేవలకు విడదల సాంబశివరావు గారు అవార్డుల పంటను కూడా రైతన్నలు పొలం దున్నినంత గొప్పగా పండించారు. కళావాహిని రాజమండ్రి వారి రాష్ట్రస్థాయి ఉత్తమ నటుడి పురస్కారం, తలారి తీర్పు నాటికకు ప్రత్యేక ప్రతిభా పురస్కారం, పట్టాభి కళాపీఠం మచిలీపట్నం వారిచే 'ఓ నాన్న కథ' నాటికల సంపుటికి ఉత్తమ నాటక రచయిత ప్రతిభా పురస్కారం, ఉగాది పురస్కారం, జివిఆర్ ఆరాధన కల్చరల్ హైదరాబాద్ వారిచే 'కళాకౌశల' ప్రతిభా పురస్కారం, ఘంటసాల నిలయం సత్తెనపల్లి వారిచే 'రంగస్థల రత్న' ప్రతిభా పురస్కారం, నెలవంక నెమలీక మాస పత్రిక వారిచే 'కలహంస' పురస్కారం గాంధీ క్లబ్ ఇండియా వారిచే 'గాంధీ సేవా పురస్కారం' ఇలా ఎన్నో పురస్కారాలని సొంతం చేసుకుని ఆ పురస్కారాలకే వన్నెతెచ్చిన గొప్ప ప్రతిభా మూర్తి విడదలవారు.

మరో అద్భుతమైన విషయం, నేను విడదల సాంబశివరావు గారి దత్త పుత్రికను. మా నాన్నగారు ఏ సాహితీ సభకు వచ్చినా "భాగ్యలక్ష్మి నాకు దేవుడు ఇచ్చిన కూతురు" అని ఎంతో ఆనందంగా, గర్వంగా చెబుతారు. నేను కూడా చాలా అదృష్టవంతురాలినండి. ఇంత గొప్ప ప్రతిభాశాలి, నవరస నటనా సార్వభౌములు, కళామతల్లి ముద్దుబిడ్డ అయిన విడుదల సాంబశివరావు గారి దత్త పుత్రిక కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ చుక్కల్లో చంద్రుడు తన నటనా కౌశలంతో, రచనలతో అందర్ని అలరిస్తూ తెలుగు కళామతల్లికి మరిన్ని సేవలు అందిస్తూ ఈ భూమ్యాకాశాలు ఉన్నంతవరకు నిండు చందమామలా వెలిగిపోవాలని కోరుకుంటూ మా నాన్నగారికి ఫాదర్స్ డే శుభాకాంక్షలు జేజేలు వందనాలు

**పింగళి భాగ్యలక్ష్మి,**
**కాలమిస్టు రచయిత్రి, 9704725609**



సూర్య
www.suryaa.com
15.6.2025
ఆదివారం అనుబంధం

# రోగనిరోధక శక్తిని సహజసిద్ధంగా పెంచడానికి

దేశవ్యాప్తంగా కోవిడ్ మరియు ఫ్లూ కేసులు పెరుగుతున్న వేళ, మీరు మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవటం చాలా ముఖ్యం. కాలానుగుణంగా వచ్చే ఇన్ఫెక్షన్లు కారణంగా తరచుగా దగ్గు, జలుబు, జీర్ణ సమస్యలు మరియు మొత్తం మీద బలహీనమైన రోగనిరోధక శక్తి వంటి అనేక ఆరోగ్య సవాళ్లు ఎదురవుతాయి. బాదం, పసుపు , అల్లం వంటి పోషకాలు అధికంగా ఉండే సూపర్ఫుడ్లను మీ ఆహారం లో చేర్చుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవటం తో పాటుగా ఈ విపత్కర సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గణనీయంగా సహాయపడుతుందని ఎంబిబిఎస్ మరియు పోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి పాటిల్ సూచిస్తున్నారు.

ఈ ఇన్ఫెక్షన్ల సమయంలో మీ శరీరంను ఈ ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుకోవటానికి మీ సాధారణ ఆహారంలో చేర్చుకోవాల్సిన, రోగనిరోధక శక్తిని పెంచే సూపర్ఫుడ్లను డాక్టర్ రోహిణి సిఫార్సు చేస్తున్నారు. అవేమిటంటే...



కాలిఫోర్నియా బాదం: డ్రై ఫ్రూట్స్లో రారాజు అయిన కాలిఫోర్నియా బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్, జింక్, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ వంటి 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు శక్తి ని పెంచడంలో సహాయపడతాయి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూూ×%) సిఫార్సు చేసిన ప్రకారం, మీ రోజువారీ ఆహారంలో బాదం పప్పును చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది , తద్వారా మొత్తం శ్రేయస్సు మెరుగుపడుతుంది. అదనంగా, కాలిఫోర్నియా బాదం పప్పును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన చర్మానికి మద్దతు లభిస్తుంది , వాటి సహజమైన సంతృప్తికరమైన లక్షణాల కారణంగా సమర్థవంతమైన రీతిలో బరువు నిర్వహణకు సైతం సహాయపడుతుంది.

పసుపు: యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందిన పసుపు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్ఫెక్షన్లను ఎదుర్కొంటుంది, ఫ్లూ సీజన్లో మీ ఆహారంలో చేర్చుకోవడం తప్పనిసరి.

అల్లం: అల్లం జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది, మంటను తగ్గిస్తుంది మరియు శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది, ఇది కాలానుగుణ మార్పుల సమయంలో సాధారణ జలుబు మరియు గొంతు నొప్పిని ఎదుర్కోవడానికి అన–ువైనదిగా చేస్తుంది.

వెల్లుల్లి: వెల్లుల్లిలో అల్లిసిన్ వంటి సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి, ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది , యాంటీమైక్రోబయల్ ప్రభావాలను ప్రదర్శిస్తుంది, ఇది ఫ్లూ సీజన్లో ప్రయోజనకరంగా ఉంటుంది.

సిట్రస్ పండ్లు: నారింజ, నిమ్మకాయలు మరియు ద్రాక్షపండ్లు వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, రోగనిరోధక శక్తిని పెంచడానికి , చర్మ ఆరోగ్యాన్ని పెంచడానికి కీలకమైనది ఈ విటమిన్ సి, కాలానుగుణ పరివర్తనల సమయంలో వాటిని కీలకంగా చేస్తుంది.

బొప్పాయి: విటమిన్లు ఏ మరియు సి సమృద్ధిగా ఉన్న బొప్పాయి జీర్ణక్రియకు సహాయపడుతుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది.

కాలానుగుణ ఆరోగ్య సమస్యల నుండి రక్షణ కల్పించడానికి మరియు మొత్తం శ్రేయస్సును కాపాడుకోవడానికి ఫ్లూ సీజన్లో బాదం వంటి ఈ సూపర్ఫుడ్లను మీ ఆహారంలో చేర్చుకోవాలని డాక్టర్ పాటిల్ సిఫార్సు చేస్తున్నారు.

# ఓ చిన్నారి అడుగు... నేటి చదువు ద్వారా రేపటి ప్రపంచం

తల్లిదండ్రుల ఆశలు... ఉపాధ్యాయుల అండతో పిల్లల అభివృద్ధి ప్రారంభం: వేసవి సెలవులు విద్యార్థుల జీవితంలో ఎంతో మధురమైన మరియు స్వేచ్ఛతో కూడిన కాలం. స్కూల్, హోమ్ వర్క్, పరీక్షల ఒత్తిడి లేకుండా తమకు ఇష్టమైన పనులు చేసుకునే, కుటుంబసభ్యులతో సమయం గడిపే అవకాశాన్ని ఈ సెలవులు కల్పిస్తాయి. కానీ, ఈ సంతోషంగా గడిపిన కాలం ముగియగానే విద్యార్థుల్లో మళ్ళీ ఒక కొత్త ఒత్తిడి మొదలవుతుంది. అది స్కూల్ మళ్లీ ప్రారంభమవుతుందన్న ఆలోచనతో వచ్చే మానసిక స్థితి.



పాఠశాల జీవితంలోకి తిరిగి సర్దుబాటు: పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతుండటంతో పిల్లల్లో మళ్లీ షెడ్యూల్కు సరిపడే జీవనశైలి తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఉదయం పూట త్వరగా లేచే అలవాటు, హోం వర్క్, టైమ్టేబుల్, యూనిఫామ్, స్కూల్ బస్ ఇవన్నీ మళ్లీ జీవితంలోకి వస్తాయి. ఈ మార్పు కొంతమందికి ఆనందకరంగా ఉ ంటే, మరికొందరికి ఒత్తిడిగా అనిపించవచ్చు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో అనవసరంగా ఆందోళనకు గురి కావద్దు. పిల్లల్ని ఇబ్బందులకు గురి చేయవద్దు. పాఠశాల విద్యా విధానానికి అలవాటు పడేందుకు తగిన ప్రోత్సాహాన్ని, చదువు పట్ల ఆసక్తిని పెంపొందించే ప్రయత్నం చేయాలి.

విద్యార్థుల్లో కనిపించే మానసిక పరిస్థితులు:

ఉత్సాహం మరియు ఉల్లాసం: కొంతమంది విద్యార్థులు స్కూల్ మిత్రులను కలుసుకునే ఉత్సాహంతో, కొత్త విషయాలు నేర్చుకునే ఆసక్తితో ముందుకు వస్తారు.

ఆందోళన మరియు సంకోచం: కొన్ని నెలల విరామం తర్వాత మళ్లీ తరగతిలో కూర్చోవడంపై కొందరు పిల్లలు ఆందోళనకు లోనవుతారు. ముఖ్యంగా చిన్నారుల్లో మళ్ళీ ఇల్లును వదిలి పెట్టే బాధ ఎక్కువగా కనిపిస్తుంది.

చదువు పై దృష్టి: సెలవుల్లో పూర్తిగా ఆటలు, టీవీ, ఫోన్లలో మునిగిపోయిన పిల్లలు మళ్లీ చదువు పై దృష్టి పెట్టడం కష్టం అనిపించవచ్చు.

ఒత్తిడి మరియు దుఃఖం: కొత్త తరగతికి వెళ్లడం, కొత్త గురువులు, కొత్త సబ్జెక్టులు ఇవన్నీ కొంత ఒత్తిడిని కలిగించవచ్చు. ముఖ్యంగా ఐ. క్యూ., ఆత్మవిశ్వాసం తక్కువగా ఉన్న విద్యార్థులకు ఇది దుఃఖం కలిగిన అనుభవంగా మారవచ్చు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవలసిన చర్యలు:

ధైర్యాన్ని కలిగించాలి: స్కూల్ పట్ల పిల్లల్లో ఆనందం కలిగించేలా చెప్పాలి. భయపెట్టే భాష వాడకూడదు ఉ
దా: స్కూల్ కు వెళ్లక పోతే సర్ కొడతారు అని అనకూడదు.

చిన్న టాస్క్ లకు ప్రాధాన్యం: మొదటి వారంలో చాలా హోం వర్క్, ఒత్తిడినిచ్చే పనులు ఇవ్వకుండా చిన్న చిన్న టాస్క్లతో విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాలి.

పాజిటివ్ విషయాలు: నువ్వు స్కూల్కి వెళ్ళడం ఎంతో గొప్ప విషయం, నీకిప్పుడు కొత్తగా చాలా నేర్చుకోవచ్చు అంటూ చెప్పాలి.

స్నేహపూర్వక వాతావరణం: పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులను కఠినంగా కాకుండా ఆత్మీయత తో దగ్గరకు తీసుకోవాలి. పిల్లల్లో బలమైన సంబంధాలను ఏర్పాటు ప్రయత్నం చేయాలి.

ఆటల సమయాన్ని ఇవ్వాలి: స్కూల్ పునఃప్రారంభమైన తర్వాత చిన్న చిన్న విరామాలు, ఆటల సమయం, కళలతో కూడిన పాఠాలు ఇవ్వడం

వేసవి సెలవుల అనంతరం విద్యార్థుల్లో వచ్చే మానసిక మార్పులు సహజం. కానీ వాటిని పట్టించుకోకుండా వదిలేస్తే, అది వారి విద్యా ప్రగతిపై ప్రభావం చూపుతుంది. అందువల్ల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు వెళ్తే, పిల్లలు సులభంగా మళ్లీ పాఠశాల జీవితం వైపు అడుగులు వేస్తారు. ఈ దశలో వారి అవసరాలను అర్థం చేసుకొని సానుకూల వాతావరణాన్ని అందించడం ద్వారా వారు ఆత్మవిశ్వాసంతో ఎదగగలుగుతారు. పిల్లలు స్కూల్ కి సుముఖతతో వెళ్లాలంటే, వారికి భయాలు లేకుండా సహాయకరమైన వాతావరణం కల్పించాలి. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తే, పిల్లలు సులభంగా స్కూల్ జీవితంలోకి సర్దుబాటు చేసుకుంటారు.

"చిన్నారుల అభివృద్ధికి తల్లిదండ్రుల సహాయం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం %–% ఇదే విజయానికి **మూలం!**"

**–డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి**
**ఫ్యామిలీ కౌన్సెలర్ 9703935321**

సూర్య
www.suryaa.com
15.6.2025
ఆదివారం అనుబంధం




# నాన్న'అంటేనే సూపర్ హీరో

నీకు జన్మనే కాదు... భవిష్యత్తుని చూపెట్టేది కూడా నాన్నే..
బయటకి కనిపించే నాన్న కోపం వెనుకశౌ%ఎవ్వరికి కనపడని ప్రేమ ఉంటుంది...
మనమెక్కిన తొలి విమానం...మన తండ్రి "భుజాలే"!
గెలిచినప్పుడు పదిమందికి ఆనందంగా చెప్పుకుని...
ఓడినప్పుడు మన భుజంతట్టి గెలుస్తావులే అని దగ్గరికి తీసుకునే వ్యక్తి ... 'నాన్న' ఒక్కడే.
నాన్న దండనలో ఒక ఒక హెచ్చరిక ఉంటుందిశౌ% అది జీవితంలో
ఎదురయ్యే ఎన్నో అడ్డంకుల్ని దాటేందుకు ఉపయోగపడుతుంది
మన జీవితంలో చాలామంది స్ఫూర్తిదాతలు ఉండొచ్చు. కాని...
ఆ జాబితాలో తొలిపేరు మాత్రం 'నాన్నదే'
నాన్న చూపిన బాటలో విజయం ఉంటుందో లేదో తెలియదు
కాని అపజయం మాత్రం ఉండదు
జీవితంలో ఎదురయ్యే కష్టాల్లో... తండ్రి ఇచ్చే తోడ్పాటుకి వెలకట్టే 'సాధనం' ఇంకా కనుగొనలేదు.
ఓడిపోయినా సరే... చేసే ప్రయాణాన్ని ఆపవద్దు అని మనకి చెప్పే తొలి గురువు - 'నాన్న'.
మనకంటూ ఒక గుర్తింపు రాక మునుపేశౌ% మనల్ని గుర్తించే వారిలో ప్రథముడు తండ్రి
తొలి జీతం అందుకున్న రోజున... మనకన్నా ఎక్కువగా ఆనందపడే వ్యక్తి 'నాన్న'
జీవితంలో ఎప్పుడు ధైర్యాన్ని కోల్పోయినా సరే గుర్తుకి వచ్చే మాట 'నాన్న'.

ఇపిల్లలిని కని, పెంచటం... వారికి విద్యాబుద్ధులు నేర్పించటం... వారి బంగారు భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దటంలో తల్లిదండ్రుల పాత్ర సమానంగా ఉన్నా, తల్లికి లభించే గుర్తింపే ఎక్కువ. అంటే తల్లి ప్రేమ సెంటిమెంట్‌గా వ్రాసే కథలు, కవితలు, తీసే సినిమాలు... వీటన్నింటినీ చూస్తే తండ్రి పాత్రకు అంతగా ప్రాధాన్యత లభించడం లేదని చెప్పవచ్చు. బిడ్డకోసం అమ్మ చేసే త్యాగం ఎంత ముఖ్యమైనదో... నాన్న పడే తాపత్రయం, శ్రమ అంతే ముఖ్యమైనవి. కానీ తండ్రి శ్రమ, అభిమానం, తాపత్రయం... అన్నీ పరోక్షమైనవి. నవమాసాలు మోసి పిల్లలిని కనటంవలన స్త్రీ (తల్లి)దే పైచేయి. పైగా పిల్లల అవసరాలరీత్యా బాల్యము అంతా అమ్మ చుట్టూ తిరుగుతుంది. అందుకే అమ్మతో ఆ బంధం అంత సులభంగా, సహజంగా ఏర్పడుతుందనటంలో అతిశయోక్తి లేదు. కానీ తండ్రి పిల్లలకు అవసరమైన సదుపాయాలను సమకూరుస్తూ వారికి ఏ లోటూ రాకుండా చూస్తాడు. పిల్లల దగ్గర ఎప్పుడూ తండ్రి ఉండేటట్టు చూసి వారిని కంటికి రెప్పలా కాపాడుతుంటాడు. ఈ నేపథ్యంలో తల్లితో పాటు తండ్రికి కూడా సమాన గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రతి ఏటా జూన్ 3 వ ఆదివారం 'ఫాదర్స్ డే' ను జరుపుకుంటున్నారు.

భార్య గర్భం దాల్చిన దగ్గర్నించి ఆమెతో పాటు సమానంగా ఆమెను, ఆమె కడుపులో ఉన్న బిడ్డను కూడా ఎంతో జాగ్రత్తగా చూసుకునే తండ్రుల సంఖ్య పెరిగింది. ప్రసవం సమయంలో, ప్రసవానంతర సమయంలో స్త్రీకి ధీటుగా స్త్రీకన్నా ఎక్కువగా కూడా పుట్టిన బిడ్డని ఎంతో జాగ్రత్త తో కూడిన మమకారంతో చూస్తున్న తండ్రుల సంఖ్య గణనీయంగా పెరిగింది అనడంలో అతిశయోక్తి లేదనే చెప్పాలి. అసలు కొన్నిచోట్ల పురుషునికి కూడా పేటర్నిటీ లీవ్ ఇస్తారని వినికిడి. మనదేశంలో కూడా ఇలా భార్యను, పిల్లల్ని బాధ్యతగా ప్రెగ్నెన్సీ నిర్ధారణ జరిగినరోజు నుంచి అత్యంత ఆదరంగా, అభిమానంగా చూసే భర్తలు ఎందరో? అంటే అలాంటి తండ్రులకి... నేడు 'ఫాదర్స్ డే' గ్రీటింగ్స్ చెప్పాల్సిన బాధ్యత మనకి లేదా? తల్లి స్థానం 'నిజం' అని, తండ్రి స్థానం 'నమ్మకం' అనేమాటను వినే ఉంటారు చాలామంది. తండ్రి ఎవరో తల్లి చెప్తే తప్ప తెలీదు అనే స్త్రీవాదులున్నప్పటికీ సైంటిఫిక్‌గా అది నిజం కానే కాదుట. పసిపిల్లలు తమ తండ్రిని గుర్తిస్తారుట. కళ్ళు తెరిచినప్పటి నుంచీ తమ తల్లితోపాటుగా తండ్రికోసం కూడా వెతుకుతారట. అంటే తమ తండ్రి స్పర్శను వారు చక్కగా గుర్తించగలరు. తల్లిదండ్రులు బిడ్డలమధ్య పెనవేసుకున్నది 'జెనిటిక్ బాండ్'. అది తరతరాలకి పాకే అపూర్వ నిధి.



**మార్గదర్శకుడిగా తండ్రి.**

'ధైర్యం నాన్న ఇచ్చేది... భద్రత నాన్న ఇచ్చేది... క్రమశిక్షణ నాన్న నేర్పేది... అవసరాలు నాన్న తీర్చేవి'... పిల్లలకు తండ్రి రోల్ మోడల్. బిడ్డ అభివృద్ధే నాన్న లక్ష్యం. తండ్రి ప్రభావం కన్పించేది కాదు... అనుభవించేది. వంద మంది ఉపాధ్యాయుల పెట్టు ఒక తండ్రి. తండ్రి కోపం వెనుక బాధ్యత ఉంది. ఎలా బ్రతకాలో నేర్పించడు తండ్రి. కాని బ్రతకటం ఎలాగో తన పిల్లలకి తెలిసేట్లుగా నేర్పించగలడు. మంచి తండ్రి ఉన్న బిడ్డలు ధన్యులు' ఇలా ఎన్నో చెప్పగలము తండ్రి గురించి. అసలు తండ్రి చూపే అభిమానం, బాధ్యతలు ఎవరికీ స్పష్టంగా కనబడవు. కానీ ప్రభావం చాలా ఉంటుంది. ఒకప్పటి తండ్రులు తమ హాబీలకు, ఇతర సుఖాలకు ప్రాధాన్యత ఇచ్చాకే కుటుంబం, భార్య, పిల్లలు అన్నట్లుగా వ్యవహరించినా... నేటితరంలో తండ్రులు చాలా జాగ్రత్తగా ప్రణాళికాబద్ధంగా పిల్లల చదువు, కెరీర్ విషయాల్లో ఆలోచిస్తున్నారు.


**ఈ తరం తండ్రులు...**

పెత్తనానికి ప్రాధాన్యత ఇవ్వటం లేదు్ష ఇంటి పనుల్లో సంపూర్ణంగా చేదోడు వాదోడుగా ఉంటున్నారు. పిల్లలకి అనుగుణంగా స్నేహితుల్లా వ్యవహరిస్తున్నార్షు పిల్లల భావోద్వేగాలు చక్కగా అర్థం చేసుకుంటున్నారు. అదనపు బాధ్యతలు మోయటంలో ఉత్సాహంగా ఉన్నారు.్ష హాబీలు, అవసరాలు కూడా విస్మరిస్తున్నార్షు బిడ్డపట్ల అపరిమితమైన వాత్సల్యాన్ని చూపిస్తున్నార్షు స్త్రీ ఉద్యోగ, ఆరోగ్యరీత్యా ఇబ్బంది పడినా తను మాత్రం సంతోషంగా అన్నీ బాధ్యతలు మోయటం గమనార్హం.

'పురుషాహంకారం అనే మాటకి అవకాశం లేకుండా పిల్లల స్నానం, భోజనం తినిపించటం అన్నీ తానే చూస్తున్నారు. పిల్లల్ని ఎత్తుకు తిప్పటం, లాలించడం, ఆడిరచటం అనే పనులకి అత్యధిక సమయాన్ని కేటాయిస్తున్నారు తమ పనులు, అవసరాలు కూడా మరిచిపోయి.

ఒకప్పుడు "అమ్మ కూచి" అన్న మాటలు నేడు చాలావరకు (ఈనాటి తండ్రుల హయాంలో) వినబడటం లేదు. "నాన్న కూచి" అన్నదే తరచుగా మనకి వినబడుతున్నది. అది అమ్మాయి అయినా అబ్బాయి అయినా వాళ్ళు "నాన్న కూచిలే"!' అయిపోతున్నారు.
సహనం, ప్రేమ, అనురాగం,

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
15.6.2025



అభిమానం, బాధ్యత... ఆలనాపాలనా... అన్నింటా తలులను మించిపోతున్నారు నేటి తండ్రులు. పిల్లలు పసిమొగ్గలు కదా! వారికి ఎవరో నేర్పక్కర్లేదు. అమ్మని... నాన్నని అభిమానించమని. కాని నేటి సిసింద్రీ లు నాన్న కావాలి, నాన్నతో వెళతాం అనటం చాలా విడ్డూరమా? కాదు, అలా పిల్లల్ని పెంచటంలో తండ్రులు తీసుకునే పాత్ర అలా ఉంది. తండ్రి ఎటువంటివాడ్కైనా తన కన్నబిడ్డ క్షేమాన్ని అభివృద్ధిని కోరుకుంటాడు అనటంలో అనుమానమే లేదు. ఎవరి మెప్పుకోసమో తన కుటుంబం కోసం పాటుపడరు. అయినా సంఘం లో తల్లి పాత్రకి వచ్చినంత గుర్తింపు తండ్రిపాత్రకు రావటం లేదు. పిల్లల ఆర్థిక అవసరాలు తీర్చటం, విద్యాబుద్ధులు నేర్పటం, భార్య, పిల్లల అవసరాలు గుర్తించటం, ఇంటి యజమానిగా తగిన సరియైన నిర్ణయాలు తీసుకోవటం... ఇవి తండ్రి బాధ్యతలుగా సంఘం నిర్దేశించింది. అవసరాల రీత్యా చిన్నతనంలో, అందునా బాల్యంలో తల్లికి అతి దగ్గరైన పిల్లలు సైతం వయసు వచ్చే కొద్దీ తమ తండ్రి విలువను తెలుసుకుని, ఆయన మనసుని అర్థం చేసుకుని ఆయన్నీ గౌరవిస్తారు. అసలు పిల్లలకి తొలి హీరో తమ 'తండ్రే'. పిల్లలు పసితనం నుంచి ఊహ తెలిసేలోపల ఏ టి.వి. యాడ్ చూసినా అందులో పురుష పాత్ర కనపడగానే 'నాన్న... డాడీ' అని పిలవటం చూస్తుంటాం.

**సమాజంలో..** మన సమాజంలో తండ్రుల మీద ఒక రకమైన భావం ఉంది. భర్తను పోగొట్టుకున్న స్త్రీ మరో వివాహం చేసుకోదు. పిల్లలకోసం బ్రతుకుతుంది. కానీ భార్య మరణించిన వ్యక్తి మరో వివాహానికి సిద్ధపడతాడు అంటారు. తల్లులలాగా తండ్రులు పిల్లల కోసం త్యాగం చేయరని ఒక బలమైన అభిప్రాయం. ఇది సామాజికంగా ఉన్న అభిప్రాయమే తప్ప, పిల్లల్ని నిర్లక్ష్యంతో తండ్రి వివాహం చేసుకోవటం కానే కాదు. పిల్లల బాగోగులు చూసేందుకే అతను మరొక పెళ్ళి చేసుకునే ఆలోచన అన్నది అంతరార్థం!

**ఎప్పటినుంచి జరుపుకుంటున్నారు.**

బాధ్యతగల పౌరులుగా పిల్లల్ని తీర్చిదిద్దే తండ్రి పాత్ర ప్రాముఖ్యతను గుర్తించి ప్రశంశిస్తూ చేసే అందమైన రోజు 'ఫాదర్స్ డే'. ప్రపంచవ్యాప్తంగా తండ్రి పాత్ర కీల కమైనా గత శతాబ్దివరకు పిల్లల జీవితంలో తండ్రి పాత్రకు సంబంధించిన అధికారిక గుర్తింపు లేదు. అసలు ఫాదర్స్ డే ఉత్సవాలను జరపాలని ఆ అవసరాన్ని గుర్తించిన మహిళ వింగ్ డాటర్ సొనారా. ఆమె వాషింగ్టన్‌లోని స్పొకన్‌కు చెందింది. ఆధునిక ఫాదర్స్ డే ఉత్సవాలకు మూలం 'అమెరికా సంయుక్త రాష్ట్రాలు'. అయినా అన్ని ప్రపంచదేశాలకు పాకింది తండ్రులందరి గౌరవార్థం ఈ పండుగ! 1909లో మదర్స్ డే అనేమాట స్మార్ట్ కుటుంబంలో తండ్రి పోషించిన పాత్ర 'ఫాదర్స్ డే'కి పునాది అయ్యింది. అసలు దానివెనుక కథ! హెన్రి జాక్సన్ స్మార్ట్, విలియమ్ స్మార్ట్ దంపతులు స్పొకన్ గ్రామంలో వుండేవారు. వారికి ఆరుగురు సంతానం. వారిలో చివరి సంతానం 'సొనారా'. ఆమె ఆరునెలల వయసులో తల్లి మరణించింది. అందరికన్నా పెద్ద పిల్ల 12 సంవత్సరాలు. ఇది 1885 నాటి స్థితి. అయితే అప్పుడు అతను (తండ్రి) మరల వివాహం చేసుకోవచ్చు. ఆ అవకాశం, హక్కు సమాజంలో ఉన్నాయి. కానీ తను వివాహం చేసుకొని సంసార సుఖంకన్నా కూడా తండ్రిగా తన పాత్రను నిర్వహించేందుకు చాలా ఇష్టపడ్డాడు. వ్యవసాయం చేస్తూనే ఆరుగురు బిడ్డలకి తల్లి లేని లోటు తెలీకుండా పెంచాడు. ఆఖరిద్కైన సొనారాకి ఆయనే తల్లి, తండ్రి అయ్యి, పాలు పట్టడం, స్నానం, ఆహారం, జోలపాడి నిద్ర పుచ్చటం, అన్నీచేసి తల్లి పాత్రను అద్భుతంగా పోషించాడు. అసలు ఆయన పెంపకంలో ఆమెకి తల్లి అనేది ఉంటుందని... తల్లి పాత్ర ఎలా ఉంటుందని కానీ తెలీలేదు. ఆమెకి తెలిసింది తనని కంటికి రెప్పలా కాపాడిన తండ్రి. ఊహ తెల్సింది మొదలు కళ్ళముందు తండ్రి. ద్కైవంలా తనను కాపాడిన ఆ తండ్రి ఋణాన్ని తీర్చుకోవటం కోసం బాగా ఆలోచించింది. అందులోంచి వచ్చినదే వేడుకగా అతని 'పుట్టిన రోజు' ఘనంగా నిర్వహించటం.

తన తండ్రి మిగిలిన తండ్రిలా కాదు. ఆషామాషీగా నిర్వహించకూడదు. తమకోసం ఎంతో త్యాగం చేసిన మానవతామూర్తి. అందుకే ఆయన జన్మదినాన్ని తండ్రులందరి జన్మదినంగా జరపాలని ఆమె అనుకుంది. కానీ ఆయన పుట్టిన తేదీ తెలియదు. కాని, జూన్ నెలలో పుట్టినట్లుగా తెలుసు. అందుకే జూన్ నెలలో ఒకరోజు గ్రామంలోని వారందరినీ పిలిచి ఈ పుట్టినరోజు కేవలం తన తండ్రిదే కాదని, అందరి తండ్రుందరిదీ అని, తండ్రులు నిర్వహిస్తున్న పాత్రను మొత్తం సమాజం తెలుసుకునే రోజని, పిల్లలకి తండ్రి ప్రేమ తెలిపే రోజని, దీన్ని "ఫాదర్స్ డే"గా జరుపుకుందాం అని ప్రకటించింది సొనారా. పైగా మదర్స్ డే ఉన్నప్పుడు ఫాదర్స్ డే కూడా ఎందుకు నిర్వహించరాదని సొనారా ప్రకటించింది. అంతా నవ్వుకున్నా కూడా ఆమె ఆ "ఫాదర్స్ డే'దీ' గుర్తింపుకోసం నిజాయితీగా తీవ్రంగా ప్రచారం చేసింది. 1910 జూన్ 19వ తేదీన 'స్పొకన్'లో తొలి ఫాదర్స్ డే జరుపుకున్నప్పుడు ఆమెకు తొలి విజయ సంకేతాలు కన్పించాయి. మినిస్టీరియల్ అసోసియేషన్ స్థానిక యంగ్‌మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ (వై.ఎం.సి.ఏ.) మద్దతుతో ఈ కార్యక్రమం జరిగింది.

అసలు మొదట జూన్ 5న మమతానురాగాలు అందించే తండ్రి పుట్టినరోజును 'ఫాదర్స్ డే'గా నిర్వహించాలనుకున్నా ఏర్పాట్లకి తగిన సమయం లేక జూన్ 3వ ఆదివారంనాడు నిర్వహించారు. అయితే 1916లో ఉడ్రోవిల్సన్ అధికారికంగా ఆమోదించాడు. 1966 జూన్ 3వ ఆదివారం ఫాదర్స్ డే నిర్వహించాలని తీర్మానంపై అప్పటి అధ్యక్షుడు 'లిండన జన్మన్' సంతకాలు చేసాడు. 1972లో 'రిచర్డ్ నిక్సన్' (అప్పటి అధ్యక్షుడు) జూన్ 3వ ఆదివారం ఫాదర్స్ డే నిర్వహించాలని శాశ్వత జాతీయ ప్రతిపత్తిని కల్పించారు. ఆనాటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ఫాదర్స్ డే ప్రసిద్ధి పొందింది.

నేటి ఆధునిక ఫాదర్స్ డే మాత్రమేకాక తండ్రులకి ప్రత్యేక రోజును కృతజ్ఞతా సూచకంగా కేటాయించినట్లు అనేక వేల సంవత్సరాల క్రితం ఉందని చరిత్రకారులు అంటారు. బాబిలోన్ శిధిలాల్లో లభించినట్లు చేస్తారు ఫాదర్స్ డే ఆనవాళ్ళు! ఎల్మెసు అనే పిల్లాడు నాలుగువేల సం॥రాల క్రితం మట్టితో కారు తయారుచేసి దానిపై ఫాదర్స్ డే సందేశాన్ని చెక్కించినట్లు చరిత్రకారులు చెప్తారు. అందులో తన తండ్రి మంచి ఆరోగ్యంగా దీర్ఘకాలం జీవించాలని ఎల్మెసు తండ్రికి ఏం జరిందన్నది అన్నట్లు ఫాదర్స్ డే ఉత్సవాలు మాత్రం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో జరుపుకునే ఆచారం ఉంది.

**ఫాదర్స్ డే మూల... సిద్ధాంతాలు...**

1908 తొలి ఫాదర్స్ డే, చర్స్ సర్వీస్, వెస్ట్ వర్జీనియా (కొందరి ఉద్దేశం) ఇంకొందరు వాషింగ్టన్‌లో వాంకోవర్‌లో, తొలి ఫాదర్స్ డే అంటారు. 1915 చికాగో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హ్యారీమీక్ జరిపాడం టారు. మరికొందరు చరిత్రకారులు "ఫాదర్స్ డే" ప్రారంభ ఘనతను వెస్ట్ వర్జీనియాకు చెందిన శ్రీమతి చార్లెస్ క్లేటన్‌ది అని అంటారు. పాశ్చాత్యదేశాల నుంచి దిగుమతి అయిన వేడుక ఇది. మనదేశంలో దీని వయస్సు శతాబ్ది కాలం లోపే. నాన్న ప్రేమకి రూపం ఉండదు... భావం తప్ప! ప్రేమని ఎలా చూపించాలో తెలియని వ్యక్తి 'నాన్న' ... నాన్న కేవలం మనకి ఇంటి పేరునే కాదు... సమాజంలో మంచి పేరుని కూడా ఇస్తాడు.. పిల్లలకి మొదటి గురువు, స్నేహితుడు, మార్గదర్శి... అన్ని 'నాన్నే'

**చివరిగా ఒక్క మాట** మనకి తండ్రి విలువ మనం ఒక బిడ్డకి తండ్రి అయినప్పుడు కాని తెలియదు. మరి నాన్నమాట ఒదాము...భవిష్యత్తు బంగారు మయం చేద్దాము ఎందుకంటే నాన్న అంటేనే సూపర్ హీరో కదా.... ఒప్పుకుంటారుగా???????

**డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి**



సూర్య
www.suryaa.com
15.6.2025

# ద్వాదశ లగ్న జాతకులపై... తండ్రి ప్రభావము

**1) మేష లగ్నం:**


ఈ లగ్నం వారికి సాధారణంగా తమ తండ్రి ఆధ్యాత్మికంగాను నైతికంగా నూఅభివృద్ధి పరమైన లక్షణాలు కలిగి ఉండుట వలన, పిల్లలు వారి సలహాలు వింటూ ఉండుట వలన అభివృద్ధిలోకి వస్తారు. తండ్రి గారు లక్ష్య సాధన కలిగిన వ్యక్తి కనుక వారిని ఆదర్శవంతంగా తీసుకుని పిల్లలు ముందుకు వెళ్తారు. సరదాలు, సాహసాలు చేస్తారు. ప్రయాణాలు ఇష్టపడతారు. బంధనాలను ఇష్టపడరు. కుటుంబ సమేతంగా సాహస యాత్రలను ఇష్టపడతారు. వారిని నిరంతరం తిప్పుతూనే ఉంటారు. వీరు ఫాదర్స్ గా ది బెస్ట్ అయితే ఇంట్లో ఉంటే మాత్రం ఆందోళన పడుతుంటారు

**2) వృషభ లగ్నం:**

ఈ లగ్న వ్యక్తుల తండ్రి గారు ఆర్థికంగా నైపుణ్యాలను ఆర్జించిన వ్యక్తిగా పట్టుదల కలిగిన వ్యక్తిగా, చేసే పనిని శ్రద్ధగా చేయుటవలన కార్యసిద్ధికి సంకేతంగా ఉంటారు. పిల్లలు వీరిని ఆదర్శంగా తీసుకుంటారు మీరు చెప్పిన మాట వింటారు తమ పిల్లలను అనేక యాక్టివిటీల కోసం సిద్ధం చేయడానికి ప్లాన్ చేసేవారిలో మొదటివారుగా ఉంటారు. తండ్రిగా ప్రతి అంశం గురించి వారికి బోధించడంలో ఆనందిస్తారు. ఇంకా, తండ్రులు విశ్వసనీయతను ఇష్టపడతారు. సున్నిత మైనా విషయాలలో అతి ప్రేమతో పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటారు.

**3) మిధున లగ్నం:**

ఇతరుల చేత పని చేయించి గలిగిన నేర్పు గలిగిన తండ్రి వీరికి లభిస్తారు. ఆ కారణంగా తండ్రి సంస్థల నిర్వాహకుడిగా ఎక్కువ అభివృద్ధిని సాధిస్తారు ఆ కారణంగా తండ్రికి పిల్లవాడితో వెచ్చించే సమయం తగ్గిపోవటం వలన ఆత్మీయత కొరవడుతుంది. దానివలన తన కష్టాలకి తండ్రే కారణం అన్న భావాన్ని పిల్లవాడు పొందే అవకాశం ఉంది అందువల్ల తండ్రి కొంత సమయాన్ని పిల్లవాడితో వెచ్చిం చుట వలన ఇద్దరి మధ్య ఆత్మీయతా పెంచుకో గలుగుతార.తండ్రులు జీవితంలో వారికంటూ రూల్స్ పెట్టుకుని ముందుకు సాగుతుంటారు. ఇది పిల్లలను ఇబ్బందుల్లో పడేస్తుంది. తండ్రులు తమ పిల్లలను సృజనాత్మక ప్రపంచం, కళలను అన్వేషించమని ప్రోత్సహిస్తున్నప్పటికీ, ప్రాపర్ షెడ్యూల్‌కి కట్టుబడి ఉండరు.




**4) కర్కాటక లగ్నం:**

ఈ లగ్నం వారికి తండ్రికి ఊహాశక్తి అధికంగా ఉంటుంది. నూతన ఆవిష్కరణలు సంగీత సాహిత్యాలు కళలు విద్య చేసే అవకాశం ఉంది. పిల్లవాడికి ఆదర్శవంతంగా ఉంటాడు. ఆశించిన స్థాయిలో పిల్లవాడు ఎదుగుదల ఉండకపోవడం వల్ల , తండ్రి ఊహ స్థాయికి తగినట్టుగా కుమారుడు ఉండక పోవడం వలన తండ్రికి అసంతృప్తి ఉంటుంది. తండ్రి కళాత్మకం, భావోద్వేగం, దయగలవారు, ఉదారంగా ఉంటాడు. కానీ వారిని ఇతర రాశులవారి నుండి భిన్నంగా ఉంచే ఒక విషయం ఏమిటంటే, ఒకసారి ఒకే విషయంపై దృష్టి పెట్టలేకపోవడం. అయితే.. పిల్లలు పిల్లలే.. తమ తల్లిదండ్రుల మానసిక స్థితిగతులను పట్టించుకోరు. అయినా కూడా.. తండ్రి పిల్లలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు.

**5) సింహ లగ్నం:**

తండ్రి క్రమశిక్షణ కలిగి ఉంటాడు. చిన్నతనం వల్ల తండ్రి చెప్పిన క్రమశిక్షణ బాధాకరంగా తోచిన తరువాత స్థాయిలో తండ్రి యొక్క గొప్పదనాన్ని గుర్తించి పిల్లవాడు అభివృద్ధిని సాధిస్తాడు.వారు సాధారణంగా, చాలా సీరియస్ వ్యక్తులు. ఈ రాశి తండ్రులూ దీనికి మినహాయింపు కాదు. వారు పూర్తిగా నిబద్ధత కలిగి ఉంటారు, పిల్లలు వారి అభిరుచిని అనుసరించడానికి, కళాత్మక నైపుణ్యంపై దృష్టి పెట్టడానికి ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తారు. అయితే ఈ రాశి తండ్రులతో సమస్యలున్నాయి. పిల్లలతో ఓపికగా వ్యవహరించడంలో వీరు కాస్త ప్రాక్టీస్ చేయాలి. ఏదేమైనా వీరు చాలా కమిటెడ్ తండ్రులు. మరింత సహనం అలవరుచుకోవాలి.

**6) కన్యా లగ్నం:**

ఈ లగ్నం వారికి బాధ్యత వహించే వ్యక్తిగా ఉంటాడు తండ్రి. కుటుంబాన్ని ముందుగా ప్రేమిస్తాడు. సకాలంలో పనులు నిర్వర్తించాలని పట్టుదల అధికముగా ఉంటుంది పిల్లవాడు కాలం నియమాలను పాటించకపోవడం అసంతృప్తికి గురి అవుతాడు. ఆ విలువలు అన్ని అనంత కాలంలో పిల్లలు గుర్తించగలుగుతారు తండ్రులు తమ పిల్లల పట్ల చాలా ఓపికగా ఉంటారు. బాగా బ్యాలెన్స్ డ్ గా ఉంటారు. . వీరు చాలా రక్షణ గా ఉ ంటారు. చాలా మొండి గా ఉంటారు. ఈ లక్షణాల వల్లే వీరికి కుటుంబం అంటే చాలా ఇష్టం, ప్రేమ ఉంటాయి.పిల్లల ఎదుగుదలతో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు.మిగతా రాశులన్నింటిలోనూ ఈ లగ్నం వారి తండ్రులు కొంత ప్రత్యేకము.

**7) తులా లగ్నం:**

ఈ లగ్నములో వారికి ఆచితూచి వ్యవహరించడం వల్ల తొందరపాటు నిర్ణయాలు లేకుండా ఉంటాడు తండ్రి. కొన్నిసార్లు తన ఆలోచనకి తనే వ్యతిరేకంగా ఆలోచించి కీడెంచి మేలు ఏంచేవిధానంలో ఉండడం వలన పిల్లవాడికి ప్రారంభములో చికాకులు కలిగిన దాని విలువలు తరవాత తెలుస్తాయి. ఈ లగ్నం పిల్ల తండ్రి సరదాగా కలిగిన వ్యక్తిగా కలిసిపోతూ ఉంటారు, ఇతరులను ఇబ్బంది పెట్టే మనస్తత్వం వుండదు మొహమాటము, వారు ద్విముఖులుగా ప్రసిద్ధి. వీరు ఒకసారి పిల్లలతో ఎంతో ప్రేమగా, ప్రశాంతంగా, కరుణతో ఉంటారు. మరు నిముషంలోనే.. ముఖ్యమైన ప్రాజెక్టు పనుల్లో బిజీ అయిపోయి గంటల తరబడి అందులో మునిగిపోయి. లోకాన్నే మరిచిపోతారు. ఈ రెండు లక్షణాలను ఈ లగ్నం ఉన్న పిల్ల తండ్రులు సమన్వయం చేసుకోగలిగితే మిగతారాశి తండ్రులకంటే ఒకడుగు ముందుంటారు.

**8) వృశ్చిక లగ్నం:**

ఈ లగ్నము వారికి సౌమ్య స్వభావం మాతృప్రేమ ఉన్న వ్యక్తి తండ్రి. అందువలన పిల్లల తప్పులను కూడా క్షమించగలరు. అందువలన అనంతర కాలంలో చిక్కులు ఎదురౌతాయి. చాలాజాగ్రత్తగా ఎక్కువ. పొదుపు ఎక్కువ. అనవసరమైన ఖర్చులు చెయ్యరు. ఇతరులతో వాగ్వాదానికి దిగరు. కొందరు తన పనేదో తను అన్నట్టుగా ఉంటారు తానూ తన కుటుంబం. తండ్రులు అప్పుడప్పుడు ఒత్తిడికి గురవుతుంటారు. అయితే, మరోవైపు పిల్లలను ఎంతో బాగా చూసుకునే లక్షణం వీరి సొంతం. వీరు చాలా భావోద్వేగులు. వారి పిల్లలు ఏడ్చినప్పుడు వీరూ ఏడ్చేస్తారు. అది వారిని బాగా ప్రభావితం చేస్తుంది. వారు తమ పిల్లలకు ప్రేమ పంచడంతో, శ్రద్ధ చూపించడంలో మంచి తండ్రులుగా ఉండటానికి అన్ని ప్రయత్నాలు చేస్తారు.

**9) ధనుస్సు లగ్నం:**

ఈ లగ్నం వారికి నాయకత్వ లక్షణాలు కలిగిన తండ్రి. పిల్లలు ను తక్కువగా పట్టించుకోవడం వల్ల పిల్లలకి తండ్రి మీద విముఖత ఏర్పడే అవకాశాలు. కొన్ని సందర్భాలలో దురలవాట్లకు లోనయ్యే అవకాశం కూడా ఉంది. చిన్నతనం నుంచి ఆదర్శ లక్షణాలు కలిగిన బంధు వర్గీయులు వీరిని కాపాడినట్లు అయితే కొంతవరకు మంచి మార్గాన్ని అనుసరించే లక్షణం ఉంటుంది ఆ కారణంగా ఎక్కువమంది గా తల్లికి దగ్గరగా ఉండడం జరుగుతుంది. ఈ లగ్నం పిల్లల తండ్రులు మొండివారు. ఇతర రాశిచక్రాలకు చెందిన తండ్రులతో పోలిస్తే ఎక్కువ మొండితనం ఉన్న తండ్రులు. కానీ వీరి ప్రత్యేకత ఏమిటంటే, వారి పిల్లలతో చాలా ఉల్లాసంగా ఉండటానికి ఇష్టపడతారు. పిల్లలు వారు కోరుకున్నంత సమయం తమ తండ్రులతో ఆడుకోవడానికి ఇష్టపడతారు. తండ్రులు కూడా వారి పిల్లలతో కలిసి ఆడతారు. అంతేకాకుండా, నాన్నలు పిల్ల లాంటి స్థితిలో ఉండటానికి ఇష్టపడతారు. పిల్లలతో ఉన్నప్పుడు బాగా ఆనందిస్తారు. తండ్రులకుండే మొండితనం వారు పిల్లలతో ఎంత చనువుగా ఉన్నా...వారి పిల్లలను క్రమశిక్షణలో ఉంచడానికి వారిని ప్రోత్సహిస్తుంది.

**10) మకర లగ్నం:**

ఆకర్షణ ప్రధానంగా వ్యాపారాది నైపుణ్యాలతోవీరి తండ్రి రాణిస్తాడు. భాషా నైపుణ్యాలు అధికంగా ఉంటాయి, గణిత శాస్త్రం పై మక్కువ. కూడా అనేక విషయాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు. తండ్రి బిడ్డల మధ్య సఖ్యత అధికంగా ఉంటుంది ఇద్దరు స్నేహితుల వ్యవహరిస్తారు. పిల్లలు తండ్రిని అనుకరిస్తారు. వారు దృఢ నిశ్చయం, కచ్చిత అభిప్రాయాలు, దృఢ సంకల్పం గల తండ్రులు. వారు తప్పనిసరిగా తమ పిల్లల ఇష్టాలకు అంతగా అనుగుణంగా ఉండనప్పటికీ తమ పిల్లలతో చక్కటి అటాచ్ మెంట్ కలిగిఉంటారు. వారు పిల్లలనుంచి మంచి ప్రవర్తన మాత్రమే కోరుకుంటారు. దీనివల్ల చాలాసార్లు వీళ్లు బాధపడతారు. ఏడుస్తారు కూడా. అయితే, వీరు గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే... పిల్లల్ని తాము అనుకున్నదే సాధించాలని బలవంతం చేయడం కంటే వారిని గమనిస్తూ ప్రోత్సహించాలి. అప్పుడే పిల్లలు జీవితంలో చాలా ఎదుగుతారు. జీవితంలో క్రమబద్ధంగా ఉంటారు

**11) కుంభ లగ్నం:**

వీరి తండ్రి న్యాయ ప్రాధాన్యత కలిగిన వ్యక్తిగా, ఉండడంవల్ల చిన్నతనంలో తన సొంత వారిని అయిన దండించే లక్షణాలు ఉండడంవల్ల పిల్లలని కొంత క్రమశిక్షణతో పెంచగలరు. ఇంటిని, తమ చుట్టుపక్కల వాతావరణాన్ని కళాత్మకంగా ఉంచడానికి ఇష్టపడతారు. అందువలన పిల్లలు కొంత దూరం గా చూస్తారు అయినప్పటికీ తరువాత కాలంలో మంచి మార్గంలో తనని అట్టే పెట్టినందుకు పిల్లవాడు సంతోషిస్తాడు. ఆ తండ్రి మార్గంలో తన అభివృద్ధిని సాధించాలని గర్వ పడతాడు.వారు వారి పిల్లలకు గొప్ప తండ్రులుగా ఉంటారు. అంతేకాకుండా, వారు తమ జీవితంలో ప్రతిదీ సజావుగా, న్యాయంగా ఉంచడానికి ఇష్టపడతారు. వారు అహంభావానికి విరుద్ధంగా ఉంటారు. ప్రజలు వారిని ఏమనుకుంటున్నారో అనేది పట్టించుకోరు. వారి ఈ మనస్తత్వమే ఇంటిని స్వర్గంగా మార్చేస్తుంది. అయితే, మతిమీరిన మంచితనం కూడా పనికిరాదన్నది గుర్తు పెట్టుకోవాలి.

**12) మీన లగ్నం:**

ఎదుటి వ్యక్తి దోషాలను గుర్తించే వాడుగా ఉంటాడు వీరి తండ్రి. ఆ కారణంగా పిల్లల తప్పులను గ్రహించుట వలన వారిని మార్గంలో పెట్టడానికి దండించే అవకాశం ఉంది. పిల్లలు ఆరంభంలో కష్టం అనిపించినా తర్వాతి కాలంలో అభిమానించే అవకాశాలెక్కువ. నాన్నలు చాలా గంభీరంగా ఉంటారు, దృఢంగా ఉంటారు. వారు పిల్లలతో ఆడటానికి ఇష్టపడరు. అయితే, పిల్లలతో దయగా ఉంటారు. ఒక ఆసక్తికరమైన వ్యక్తిగా, పిల్లల గురించి ప్రతిదీ తెలుసుకోవడానికి సిద్ధంగా ఉంటారు. పిల్లలకి కొత్త విషయాలు ఏకగ్రత క్రమశిక్షణ ఉండాలని కోరుకుంటారు. సరియైన మార్గములోకి వెళ్లి తమ పేరు నిలబెట్టాలని ఒక ఆశ లోపల నిరంతరము. కొందరు తండ్రులు తమ పిల్లలు ఏ రంగము ఎంచుకున్న దాని గురించి బాగా తెలుసుకొని పిల్లల ఇష్టము ఆసక్తి బట్టి మౌనముగా అయిన ప్రోత్సాహమిస్తారు.ఈ లగ్నములో పిల్లలకు మాత్రము తండ్రి పై చాల భయభక్తులు గౌరవము ఉంటాయి.

డాక్టర్ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్యము & వాస్తు నిపుణురాలు

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
15.6.2025






దగ్గుబాటి అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న 'రానా నాయుడు' సీజన్ 2 ఎట్టకేలకు ఈరోజే ఓటీటీలోకి అడుగు పెట్టింది. విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ నెట్ ఫ్లిక్స్ లో తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ లో వాడిన అసభ్యకర పదజాలం వల్ల గట్టిగానే విమర్శలు మూటగట్టుకున్నారు. మరి దీనికి కొనసాగింపుగా వచ్చిన రెండో సీజన్ ఎలా ఉందో రివ్యూలో తెలుసుకుందాం పదండ

**కథలోకి వెళ్తే**

%మొదటి సీజన్ లో%ా% బాలీవుడ్‌లో ఏ సెలబ్రిటీకి ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించగల ఏకైక వ్యక్తి రానా నాయుడు (రానా). భార్య, ఇద్దరు పిల్లలతో అతనిది హ్యాపీ లైఫ్. సరిగ్గా అదే సమయంలో రానాకు అస్సలు పడని అతని తండ్రి నాగా నాయుడు (వెంకటేష్) జైలు నుంచి బయటకు వస్తాడు. నాగా నాయుడికి మరో ఇద్దరు కొడుకులు తేజ్ నాయుడు (సుశాంత్ సింగ్), జఫ్ఫానాయుడు (అభిషేక్ బెనర్జీ) ఉంటారు. కుటుంబ సమస్యలతో రానా సతమ తం అవుతాడు.సీజన్ 2లో%ా% రానా తన కుటుంబ భవిష్యత్తును కాపాడేం దుకు చివరి సారిగా ఒక రిస్కీ ఆపరేషన్ చేయాలన ుకుంటాడు. కానీ కొత్త శత్రువు రావూఫ్ మీర్జా (అర్జున్ రాంపాల్) పాత గొడవలను తిరిగి తెస్తాడు. నాగ, రానా%ా% సోదరులు తేజ్ (సుషాంత్ సింగ్), జఫ్ఫా (అభిషేక్ బెనర్జీ), రానా భార్య నైనా (సుర్వీన్ చావ్లా), పిల్లలు నిత్య (ఆఫ్రా సయీద్), అని (మాధవ్ ధింగ్రా) మధ్య సంఘర్షణలు మరింత తీవ్రమవుతాయి. రానా కొడుకు కిడ్నాప్ తో స్టోరీ ఇంట్రెస్టింగ్ మలుపు తిరుగుతుంది. ఈ క్రమంలోనే రానా, నాగ ఇద్దరూ ఒక్కటై అనీని రక్షించడానికి రంగంలోకి దిగుతారు. కొడుకు సురక్షితంగా దొరకగానే నాగను ఫ్యామిలీ నుంచి తప్పుకోవాలని రానా వార్నింగ్ ఇస్తాడు.
మరోవైపు తన శత్రువు సైఫ్ ను రానా అంతమొందిస్తాడు. కానీ జైల్లో ఉన్న సైఫ్ సోదరుడు రావూఫ్ రానాపై పగ తీర్చుకుంటానని శపథం చేస్తాడు. ఈ క్రమంలోనే రానా, రాజత్ కపూర్ తో కలిసి ఒక చివరి మిషన్ లో పాల్గొనాలని డిసైడ్ అవుతాడు. ఆ చివరి మిషన్ ఏంటి? అనీని రానా, నాగా కలిసి ఎలా కాపాడారు ? చివరికి నాయుడు ఫ్యామిలీ అంతా ఒక్కటయిందా? లేదా? రానాకు నా అనుకున్న వాళ్ళే ఇచ్చే దిమ్మతిరిగే షాక్ ఏంటి? రావూఫ్ పగ తీర్చుకున్నాడా? అనేది తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

**విశ్లేషణ**

సీజన్ 1లో అశ్లీల భాష, అతిగా హింసపై తెలుగు ప్రేక్షకుల నుండి వచ్చిన విమర్శలను పరిగణనలోకి తీసుకుని%ా% సీజన్ 2లో అలాంటి సన్నివేశాలు, అనవసర హింస తగ్గించారు. వెంకటేష్ పాత్రకు సంబంధించి అఫెన్సివ్ కంటెంట్‌ను కంట్రోల్ చేశారు. కానీ సీజన్ 1లో ఉన్న రా, ఎడ్జీ టోన్‌ను సీజన్ 2లో తగ్గించడం వల్ల సిరీస్ ఒరిజినల్ పంచ్‌ను కోల్పోయింది. సాధారణ యాక్షన్-థ్రిల్లర్‌లా మారిపోయిందని చెప్పాలి. అలాగే నాగ వన్-లైనర్స్ తగ్గడం కూడా డిసప్పాయింట్ చేసింది. కథలో స్థిరత్వం లేదు. ట్విస్ట్‌లు, ఎమోషనల్ సీన్స్ అంతగా ఇంపాక్ట్ క్రియేట్ చేయలేదు. క్రికెట్, సినిమా, రాజకీయాల నేపథ్యాన్ని డీప్‌గా ఎక్స్‌ప్లోర్ చేయలేదు. రానా-నైనా రిలేషన్‌షిప్, జఫ్ఫా లవ్ స్టోరీ సున్నితంగా చూపించినప్పటికీ, అవి సిరీస్‌కు బలం చేకూర్చలేదు.రానా-నాగ మధ్య తండ్రి-కొడుకు సంఘర్షణ, జఫ్ఫా %-% తేజ్ పాత్రల ఎమోషనల్ సీన్స్ కథకు మంచి డెప్త్ జోడించాయి. తేజ్ %-% అన్నా ప్రేమ కథ హార్ట్ టచింగ్ గా ఉంది. నాయుడు కుటుంబంలోని గ్రే షేడ్స్ రియలిస్టిక్‌గా అన్పిస్తాయి. అయితే 8 ఎపిసోడ్ లలోని సీన్స్ కొంత డ్రాగ్ అనిపించాయి. ఎడిటింగ్ మరింత టైట్‌గా ఉంటే, ఇంపాక్ట్ ఎక్కువగా ఉండేదివెంకటేష్ దగ్గుబాటి నాగ నాయుడుగా మరోసారి ఆకట్టుకున్నాడు. సీజన్ 1లో వచ్చిన విమర్శలను దృష్టిలో పెట్టుకుని, ఈ సీజన్‌లో ఆయన పాత్రను మరింత రిఫైన్డ్‌గా, డెప్త్‌తో ఉండేలా చూసుకున్నారు. ఆయన హైదరాబాదీ యాస "వెంకీ ఆసన" సన్నివేశం తెలుగు ప్రేక్షకులకు మంచి ట్రీట్. రానా దగ్గుబాటి తన పాత్రను సమర్థవంతంగా పోషించినప్పటికీ, సీజన్ మొత్తం ఒకే ఎక్స్‌ప్రెషన్ ఉండడం బోర్ కొడుతుంది. ఎమోషనల్ సన్నివేశాల్లో కనెక్షన్ లోపించింది. సుర్వీన్ చావ్లా, కృతి ఖర్బంద, ఆఫ్రా సయీద్, ఆదితి శెట్టి వంటి లేడీస్ పాత్రలకు సీజన్ 2లో ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇవ్వడం ప్లస్ పాయింట్. అర్జున్ రాంపాల్ రావూఫ్ మీర్జా అనే విలన్‌గా మెప్పించాడు. క్రికెట్ బ్యాట్‌తో హింస సన్నివేశాలు ఆయన పాత్రకు బలం చేకూర్చాయి. అభిషేక్ బెనర్జీ (జఫ్ఫా) ఈ సీజన్‌లో షో-స్టీలర్. జఫ్ఫా-తస్నీమ్ సీన్స్ బాగున్నాయి. జయకృష్ణ గుమ్మడి సినిమాటోగ్రఫీ ముంబై అండర్ వరల్డ్‌ను డార్క్ టోన్స్‌తో అద్భుతంగా చూపించింది. జాన్ స్టీవర్ట్ ఎదురి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాగుంది.
పాజిటివ్స్ ం నటీనటులు, సినిమాటోగ్రఫీ, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్
నెగెటివ్ పాయింట్స్ం కథ, ఎపిసోడ్స్ లెంగ్త్, ఎడిటింగ్, రానా పాత్ర

**చివరగా**


పక్కా దగ్గుబాటి అభిమానులకు ఈ సీజన్ మంచి ట్రీట్. కానీ క్యారెక్టర్ లు బాగున్నా కథ దెబ్బేసింది భయ్యా. మిగతా వాళ్ళకు రెగ్యులర్ యాక్షన్-థ్రిల్లర్ ఫీలింగ్ తో నిరాశ కలిగిస్తుంది.

---

సంతానం ఎప్పుడు కూడా సేఫ్ గేమ్ ఆడుతూనే ఉంటారు. హారర్, కామెడీ జానర్లో ఆడియెన్స్ను మెప్పిస్తుంటారు. రెగ్యులర్ కమర్షియల్ హీరోగా ప్రయత్నించరు. రా అండ్ రస్టిక్ కారెక్టర్లను వేయరు. తనకు వచ్చిన, తెలిసిన కామెడీనే సంతానం నమ్ముకుంటారు. అందుకే డీడీ ఫ్రాంచైజీలను అలా కంటిన్యూ చేస్తూనే ఉంటారు. గత నెలలో డీడీ నెక్ట్స్ లెవెల్ అంటూ తమిళ ఆడియెన్స్ను ఓ మోస్తరుగా మెప్పించారు. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీలోకి వచ్చింది. మరి ఈ మూవీ తెలుగు ఆడియెన్స్ను ఏ మేరకు నవ్విస్తుందో చూద్దాం.

**కథ**

హిచ్ కాక్ ఇతియరాజ్ (సెల్వ రాఘవన్) ఫేక్ రివ్యూలు, తప్పుడు రివ్యూలు ఇచ్చి సినిమాల్ని చంపే వ్యక్తుల్ని టార్గెట్ చేస్తుంటాడు. ఆత్మగా మారిన ఆ హిచ్ కాక్ ఇతియరాజ్ అలా రివ్యూయర్లను తన థియేటర్లకు ఆహ్వానించి మరీ చంపేస్తుంటాడు. రివ్యూయర్ల ఫ్యామిలీస్ని కూడా వదిలి పెట్టడు. అలాంటి హిచ్ కాక్ ఓ సారి యూట్యూబ్ రివ్యూయర్ అయిన కిస్సా 47 (సంతానం)కి ఆహ్వానం పంపిస్తారు. అలా ఫ్యామిలీతో వచ్చిన సంతానం థియేటర్ నుంచి బయటకు వెళ్లాడా? హిచ్ కాక్ పెట్టిన పరీక్షలు ఏంటి? థియేటర్లో ప్రదర్శించిన సినిమా ఏంటి? ఆ సినిమా ప్రపంచంలోకి వెళ్లిన కిస్సా అండ్ ఫ్యామిలీకి ఎదురైన పరిస్థితులు ఏంటి? చివరకు కిస్సా తన తెలివితో బయట పడతాడా? లేదా? అన్నదే కథ.
డీడీ ఫ్రాంచైజీలో వచ్చే చిత్రాల కాన్సెప్ట్ ఒకేలా ఉంటుందన్న సంగతి తెలిసిందే. హీరో అండ్ గ్యాంగ్, విలన్ గ్యాంగ్ అంతా కూడా చివరకు ఓ పాడుపడ్డ బంగ్లాలోకి లేదంటే దెయ్యం ఉండే భవనంలోకి వెళ్తుంది. అక్కడ కామెడీ, హారర్ ఎలిమెంట్స్ను పుట్టిస్తారు.. చివరకు ఏదో ఒకలా ఆ బంగ్లా నుంచి బయటకు వచ్చేస్తుంటారు. సింపుల్గా డీడీ ఫ్రాంచైజీల కథ ఇదే. అయితే ప్రతీ సారి నవ్వించడం, భయపెట్టడంలో సంతానం సక్సెస్ అవుతున్నారు. కామెడీ ట్రాక్లు బాగానే క్లిక్ అవుతుంటాయి.
ఈ డీడీ నెక్ట్స్ లెవెల్ విషయానికి వస్తే కాన్సెప్ట్ కాస్త లాజిక్కు దూరంగా, నమ్మ శక్యం కాకుండా ఉంటుంది. అయితే ఇలాంటి హారర్, కామెడీ జానర్లకు లాజిక్స్ ఏంటి? అని వదిలేస్తే హాయిగా కొన్ని చోట్ల నవ్వుకోవచ్చు.. ఇక ఎలాగూ ఓటీటీలోనే కాబట్టి.. ఇంకొన్ని చోట్ల ఫాస్ట్ ఫార్వార్డ్ చేసుకోవచ్చు. ఇందులో రివ్యూలు, సినిమాలు అనే కాన్సెప్టుని టచ్ చేశాడు దర్శకుడు. బ్యాడ్ రివ్యూలు ఇచ్చి సినిమాని చంపితే దర్శక, నిర్మాతలు ఎంతగా ఫీల్ అవుతారు.. ఎంత మంది ఇబ్బంది పడతారు అని ఓ డైలాగ్లో చెప్పిస్తారు. ఇక సినిమాలు బాగా తీస్తే.. మంచి సినిమాలు వస్తే.. రివ్యూలు ఎందుకు బ్యాడ్గా ఇస్తాము అని హీరో పాత్రతో మరో సందర్భంలో చెప్పిస్తారు. సినిమా గురించి బాగా తెలిసిన వాడే రివ్యూలు ఇవ్వాలని, చెప్పాలని మరోచోట ఓ డైలాగ్ కనిపిస్తుంది. ఇక ఈ మాట వింటే అందరికీ ఓ డైలాగ్ గుర్తుకు వస్తుందేమో. వంట చేయడం వస్తేనే, మాస్టర్ చెఫ్ అయితేనే టేస్ట్ బాగుందా? లేదా? అనే చెప్పే అర్హత ఉంటుందా? నచ్చిందా? నచ్చలేదా? అని చెప్పడానికి సినిమా తీయడం తెలియాలా? అని అడిగే ఛాన్స్ ఉంటుంది. ఇక ఇదే చిత్రంలో 'మంచి సినిమాకు బ్యాడ్ రివ్యూ ఇచ్చినా.. బ్యాడ్ సినిమాకు గుడ్ రివ్యూ ఇచ్చినా జనాలు పట్టించుకోరు.. సినిమా బాగుంటే ఎవ్వరూ ఆపలేరు' అనే మరో డైలాగ్ కూడా ఉంటుంది. ఇందులో దర్శకుడు ఎవరి కోణం తీసుకున్నారు.. ఆయన వాదన ఏంటి? అన్నది కూడా స్పష్టంగా అర్థం కాదు. ఇలానే మాలీవుడ్లో ఓ సినిమా వచ్చింది. బ్యాడ్ రివ్యూల్ని ఇచ్చే వాళ్లని వెతికి వెతికి చంపుతారు. రివ్యూ ఎలా రాశారో అలానే వారిని ముక్కలు ముక్కలుగా నరికేస్తుంటాడు. అది ఓ సీరియస్ మూవీ. కానీ ఇక్కడ డీడీ నెక్ట్స్ లెవెల్ హారర్, కామెడీ జానర్.
ఇక్కడ అలాంటి భారీ రక్త పాతం, సీరియస్ మ్యాటర్ ఏమీ కనిపించదు. కానీ రివ్యూలు, రివ్యూల ప్రభావం




సినిమా మీద ఉంటుందని ఓ పాయింట్ చెప్పే ప్రయత్నం చేశాడు. సినిమా చూడకుండానే రివ్యూలు ఇవ్వడం, థియేటర్లో కూర్చుని సినిమా చూడకుండానే రివ్యూలు చెప్పడం.. లైవ్ అప్డేట్లు ఇవ్వడం వంటి వాటిపై సెటైర్లు వేశారు. ఇక ఈ కాన్సెప్ట్ను కాస్త పక్కన పెడితే.. సినిమాలో చూపించిన సినిమా అంత గ్రిప్పింగ్, ఇంట్రెస్టింగ్గా ఏమీ అనిపించదు.
క్రూయిజ్ షిప్ సీన్లు ఏమీ ఆకట్టుకోవు. ఇక ఐలాండ్లోని గెస్ట్ హౌస్ సీన్లు కొన్ని చోట్ల నవ్విస్తాయి. క్యానిబల్స్ ట్రాక్ కూడా ఏమంత ప్రభావం చూపించదు. మధ్య మధ్యలో సంతానం, రాజేంద్రన్ కామెడీ ట్రాక్, ఈ ఇద్దరి పంచ్లు నవ్విస్తాయి. క్లైమాక్స్లో రాజేంద్రన్ పొట్ట చెక్కలయ్యేలా నవ్విస్తారు. వీరిద్దరే ఈ సినిమాకు కాస్త ఉపశమనంలా అనిపిస్తారు. గౌతమ్ మీనన్ అసలు ఇలాంటి పాత్రలు ఎందుకు ఒప్పుకుంటున్నారో ఎవ్వరికీ అర్థం కాదు. రెడిన్ కింగ్స్లే, యషికా, కస్తూరీ శంకర్, నిళగళ్ రవి ఇలా అందరి పాత్రలు పర్వాలేదనిపిస్తాయి. టెక్నికల్గా డీడీ నెక్ట్స్ లెవెల్ మూవీ పర్వాలేదనిపిస్తుంది. అంతా ఒకే చోట కథను చూపిస్తారు. లొకేషన్స్ కూడా పెద్దగా ఉండవు. సాంగ్స్ అంతగా గుర్తుండవు. తెలుగు డబ్బింగ్ అంతా సెట్ కాలేదనిపిస్తుంది. డైలాగ్స్, పంచ్లు బాగుంటాయి. హారర్ ఎలిమెంట్స్ కూడా మరీ అంతగా ఏమీ ఉండవు. ఆర్ఆర్ కొన్ని చోట్ల భయపెట్టించేలా ఉంటుంది. డీడీ నెక్ట్స్ లెవెల్ అనే సినిమా పేరుకు తగ్గట్టుగా నెక్ట్స్ లెవెల్ అన్నట్టుగా ఏమీ లేదు. సంతానం-రాజేంద్రన్ ట్రాక్, కొన్ని చోట్ల కామెడీని ఎంజాయ్ చేసేలా, ఓ సారి ఎంజాయ్ చేసే టైం పాస్ మూవీలా

సూర్య
www.suryaa.com
15.6.2025



## 15. 6.2025 నుంచి 21.6.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)



### మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

వారం ప్రారంభంలో వృత్తిపరమైన విషయాల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు గృహ వాతావరణం కొంత అసౌకర్యంగా ఉంటుంది. తల్లి ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. రవి మిధున రాశిలోకి ప్రవేశించడంతృతీయ స్థానం కావడం వల్ల ప్రభావం ధైర్య సాహసాలు పెరుగుతాయి నిర్ణయం సామర్థ్యం పెరుగుతుంది. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన విషయాలలో, ముఖ్యంగా గవర్నమెంట్ సంబంధించిన పనులలో వేగము, ద్వారా ఉత్సాహము. గురువులు పెద్దలు ఆశీర్వచనాలు, ఉన్నత విద్య కొరకు విదేశీ ప్రయాణాలకి కొంత అవకాశములు. వారం మధ్యలో ఆర్థిక సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి, ముఖ్యంగా విదేశాలలో ఉండే తోబుట్టువులు, స్నేహితులు సహకారం మరియు బహుమానాల రూపంలో కూడా అందుకుంటారు. నూతన వాహనాలు, గృహములు సంబంధించిన అంశముల మీద విస్తృతంగా దృష్టి సారిస్తాం



### వృషభరాశి

కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు
మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో సూర్యుని మార్పు వల్ల మాటలు విషయంలో. కుటుంబ వ్యవహారాలలో, గృహ వాతావరణంలో కుటుంబ సభ్యులతో, ఆర్థిక అంశాలలో తగిన విధంగా ఆచితూచి వ్యవహరించాలి. ఆకస్మిక చికాకులు ఇబ్బంది పెట్టే విధానం. అనవసరమైన ఖర్చు . కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. వారము మధ్యలో వృత్తికి సంబంధించిన విషయాలలో ప్రయాణాలకు అవకాశం. బాధ్యతలు పెరుగుతాయి. అనవసర విమర్శలకు దూరంగా ఉండాలి. వారం చివరిలో సహకార లబ్ధి, ఆశించిన ఫలితాలు పొందుతారు ఆర్థిక విషయాలు అనుకూలం, ఎంతగానో ఎదురు చూస్తున్న విషయాలలో దూర ప్రదేశము నుంచి ఆసక్తికరమైన సమాచారాన్ని అందుకుంటారు. ముఖ్యంగా శ్రమ అధికంగా ఉంటుంది, ఒత్తిడి, బంధు వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి.



### మిధునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ముఖ్యమైన విషయాలలో ఆలస్యాలు ఆటంకాలు, ఆరోగ్య విషయంలో శ్రద్ధ, ప్రయాణాలలో చికాకులు, అనవసరమైన వ్యయాలు, ఆశించిన అంశాలలో చాలా సామాన్య ఫలితాలు ఇస్తాయి. పౌరుషం పెరుగుతుంది, కంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి, వృత్తికి సంబంధించిన విషయాలలో, భాగస్వామ్య వ్యవహారాలలో ఉన్నత స్థాయి వ్యక్తుల యొక్క సహకారాన్ని ఆశిస్తారు. వారం మధ్యలో దూర ప్రయాణానికి, ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి విదేశీ అవకాశా ములు. ఇతరుల సహకారాన్ని తీసుకునేటప్పుడు వైరాగ్య ధోరణిని వదిలేయాలి. తోబుట్టువులుతో వైరికి దూరంగా ఉండాలి. వ్యాపార విస్తరణ కోసం ఆలోచనలు చేస్తారు, శ్రమ అధికం. వారం చివరిలో ఆర్థికపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. కుటుంబ వాతావరణంలో ఆనందాన్ని కలిగిస్తుం



### కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ద్వితీయాధిపతి అయిన సూర్యుడు వ్యయ స్థానములో బుధ గురువులతో కలసి సంచారం, ద్వితీయంలో కుజ కేతువులు, అష్టమ రాహువు సప్తమ అష్టమ నవమ దశమ స్థానాలు మీదుగా చంద్రసంచారం, పరిశీలించగా అనవసరమైన ఖర్చులకి దూరంగా ఉండాలి, ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం, ఆరోగ్యము తగిన శ్రద్ధ తీసుకోవాలి. అయితే చంద్రుని ప్రభా వం వల్ల సంఘంలో గుర్తింపు గౌరవం, చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి, మైత్రి బంధాలు బలపడతాయి, విదేశీ వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో ధన రాబడి, వారం మధ్యలో తండ్రి ఆరోగ్యం, ఆకస్మిక విషయాలు, విదేశీ వ్యవహారాలు, ఉన్నత విద్య, వ్యాపార వ్యవహారాలు కొంత ఆందోళనను, అశాంతిని కలిగిస్తాయి. నిరాసానిస్పృహాలను అధిగమించాలి,



### సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము


వారం ప్రారంభంలో సూర్య భగవానుడు, బుధ గురవులతో కలిసి లాభ స్థానం సంచారం ఆశించిన పనులలో విజయం, ఆర్థిక లాభం, ఆగుతూ వస్తున్న అనేకమైన పనులు ముందుకు వెళతాయి. సంఘంలో గుర్తింపు గౌరవం, మిత్రుల సహకారం, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి. రోగ నిరోధక శక్తి, శత్రు రోగ రుణాల మీద విజయాన్ని సాధిస్తారు. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన పనుల జరగడానికి సూచనలు. అనవసరమైన ఖర్చులు నియంత్రించుకో గలుగుతారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతారు. మీ మీద మీకు నమ్మకం, స్థిరమైన అభిప్రాయాలు. మధ్యలో వ్యాపార విస్తరణ స్నేహ సంబంధాలు బలపడతాయి, నూతన పరిచయాలు విందు వినోదాలు, భాగస్వామ్య వ్యవహారాలలో పెట్టుబడులకి ఆలోచనలు, జీవిత భాగస్వామితో నూతన ప్రదేశాలకి వెళ్ళడానికి అవకాశాలు. వారం చివరిలో ఆకస్మికంగా అనవసరమైన ఖర్చు,



### కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో సూర్యభగవానుడు దశమ స్థానములో గురు ,బుధునితో సంచారం. పంచమ , షష్ఠ, సప్తమ, అష్టమ స్థానంలో మీదుగా లాభాధిపతి చంద్రసంచారం, వ్యయ స్థానములో కుజకేతువులు. వృత్తి సంబంధమైన విషయాలలో అధిక శ్రమతో ముందుకు వెళతారు. నూతన వృత్తులకు ప్రయత్నం చేసే వారికి మంచి అవ కాశాలు. గౌరవం బాధ్యతలు పెరుగుతాయి. ఉన్నత స్థాయి వ్యక్తులతో మాటామంతి. ఆలోచనలు ఫలిస్తాయి, సంతానమునకు అభివృద్ధి, ఆర్థిక విషయాల కోసం ఎక్కువ ఆలోచనలు చేస్తారు. రుణాలు చెల్లిస్తారు, ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది, శత్రువుల మీద విజయం సాధిస్తారు. కోర్టు వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, పోటీలు అనుకూలం, వృత్తిని పుణ్యాలను పెంచుకుంటారు. తగిన గుర్తింపు గౌరవం. భాగస్వామి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మైత్రి బంధాలు బలపడతాయి.



### తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు


వారం ప్రారంభంలో నవమస్థానంలో సూర్యుడు ప్రవేశం, గురు బుధునితో కలిపి సంచారం, లాభ స్థానంలో కుజ కేతువులు,, చతుర్థ పంచమ షష్ఠ సప్తమ స్థానాలమీదుగా దశమాధిపతి చంద్రసంచారం, ఫలితా అంశాలు గమనించగా తండ్రి ఆరోగ్యశ్రద్ధ తీసుకుంటారు, పెద్దలతో ఉన్నత స్థాయి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. గవర్నమెంట్ పనులలో ఉన్నత స్థాయి అధికారులు రాజకీయ నాయకుల సహకారాన్ని కోరుకుంటారు. ఉన్నత విద్య కొరకు విదేశీయానానికి శ్రమ చేస్తారు. గృహ వాతావరణం అసౌకర్యంగా ఉంటుంది, ప్రశాంతత తక్కువ, విద్యార్థులు విద్య మీద దృష్టిని కేటాయించాలి. గృహ వాహన రిపేర్ల కొరకు శ్రద్ధ. వారం మధ్యలో పందెములు, బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. స్త్రీ సంతానం అభివృద్ధి. పురుష సంతానం మీద , వారి అలవాట్లు, అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిని కేటాయించాలి.



### వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు


వారం ప్రారంభంలో సూర్య భగవానుడు మిధున రాశిలో అష్టమ స్థానంలో, గురు బుధునితో కలిసి సంచారం, రాజ్య స్థానంలో కుజ. కేతులు. షష్ఠ శుక్ర, తృతీయ, చతుర్ధ, పంచమా, షష్ఠ స్థానముల మీదుగా నవమా ధిపతి చంద్ర సంచారం. ఫలితాంశములను గమనించగా వ్యక్తిగత ఆరోగ్య విషయంలో, అధిక ఖర్చులు, ఆక స్మిక ప్రయాణాలు, వృత్తిపరమైన చికాకులు, వారసత్వ ఆస్తుల గురించి చర్చలు, ముఖ్యముగా కుటుంబ వ్యవహారాలు ఊహించని ఇబ్బందులను పెంచుతాయి. తలనొప్పి, కంటికి సంబంధించిన అనారోగ్యాలు, నిర్లక్ష్యం చేయరాదు. దగ్గర ప్రయాణాలకు అవకాశం, ముఖ్య వ్యవహారాలలో శక్తి సామర్థ్యాలను పెంచుకుంటూ ముందుకు వెళ్ళడానికి కృషి చేస్తారు. వారం మధ్యలో డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనమునకు సంబంధించిన ఇబ్బందులు, అధికం. గృహ వాతావరణం అసౌకర్యం



### ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము

, వారం ప్రారంభంలో సూర్య భగవానుడు మిధున రాశిలో సప్తమ స్థానంలో గురు బుధునితో కలిపి సంచారం, ద్వితీయ తృతీయ చతుర్ధ పంచమ స్థానముల మీదుగా అష్టమాధిపతి చంద్రుని సంచారం, నవమ స్థానంలో కుజకేతువులు, పంచమములో శుక్రుడు ఫలితాంశములను గమనించగా వ్యాపార వ్యవహారములలో, స్నేహ సంబంధాలలో తగిన జాగ్రత్తలు అవసరం. జీవిత భాగస్వామితో అనవసర వాదనలకు దూరంగా ఉండాలి, ఆర్థిక విషయాలలో ఆటంకాలు, వాగ్దానాలు నిలుపుకోవడంలో ఇబ్బందులు, అనవసర ఖర్చులు కుటుంబ వ్యవహారాల్లో చికాకులను పెంచుతాయి. వారం మధ్యలో పౌరుషం పెరుగుతుంది నాయకత్వ లక్షణాల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. వ్యక్తుల సహకారాన్ని పొందుతారు. నూతన గృహ వాహనములకు, రుణముల కొరకు ప్రయత్నాలు చేస్తారు. వారాంతంలో విందు వినోదాల్లో పాల్గొంటారు,



### మకరరాశి

ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు


వారం ప్రారంభంలో సూర్య భగవానుడు మిధున రాశిలో షష్ఠస్థానంలో, గురు బుదునితో సంచారం. లగ్న ద్వితీయ తృతీయ చతుర్ధ స్థానముల మీదుగా సప్తమాధిపతి చంద్రుని సంచారం, అష్టమంలో కుజకేతువులు, చతుర్థంలో శుక్రుడు, ఫలితాంశములను గమనించగా, ఆరోగ్య విషయంలో అనుకూలంగా ఉంటుంది, విద్యార్ధులకు పోటీ తత్వం పెరుగుతుంది, రుణములు చెల్లిస్తారు, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, అనవసర ఖర్చులను కొంతమేర నియంత్రించుకోగలుగుతారు. రహస్య శత్రువుల విషయంలో జాగ్రత్తలు అవసరం, బాతృ వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు, ఉల్లాసంగా ఉత్సాహంగా కొత్త పనులు మొదలు పెడతారు. భాగస్వామి వ్యవహారాల మీద దృష్టి సారిస్తారు. జీవిత భాగస్వామి సహకరిస్తారు. క్తుల ప్రమేయాన్ని అధిగమించడానికి ప్రయత్నం చేస్తారు. లిలిలి



### కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో పంచమ స్థానంలో సూర్యుని ప్రవేశం, గురునితో, బుధుని తో కలిపి సంచారం, వ్యయ,లగ్న ద్వితీయ తృతీయ స్థానముల మీదుగా షష్టాధిపతి చంద్రుని సంచారం, లగ్న రాహువు, సప్తమ కుజ కేతువు, ద్వితీయ శని, తృతీయ శుక్ర సంచారము, ఫలితములు గమనించగా సంతాన సంబంధమైన, పెట్టుబడులు విషయాలలో, కొంత చికాకులు. ఉద్వేగాల అధికంగా ఉంటాయి. మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆర్థిక ఖర్చులు నియంత్రించుకోవడానికి ప్రయత్నం చేస్తారు, సమయానికి ఆహార స్వీకరణ విశ్రాంతి అవసరం, వృత్తిపరమైన ప్రయాణములు. జీవిత భాగస్వామి తోను వారి యొక్క బంధువులతో మాట్లాడేటప్పుడు, అనవసర అపార్థములకు లోను కాకుండా జాగ్రత్తలు అవసరం. పౌరుషం నాయకత్వ లక్షణాలు ఆదిపత్య ధోరణిని విడనాడాలి. చిన్న చిన్న విషయాలకి కలహములు



### మీన రాశి


పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో షష్ఠాధిపతి అయిన సూర్య భగవానుడు చతుర్దంలో గురు బుదునితో కలిపి సంచారం, షష్టంలో కుజకేతువులు, ద్వితీయ శుక్రా, లాభ, వ్యయ, లగ్న ద్వితీయ స్థానములమీదుగా పంచమాధిపతి చంద్రసంచారం, వ్యయ రాహు, లగ్న శని ఫలితాంశములను గమనించగా గృహ వాహన, తల్లి ఆరోగ్యం, వ్యవసాయ సంబంధం అంశాలు కొంత అసౌకర్యం. మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు విద్య మీద దృష్టి అవసరం. లాభ చంద్రసంచారము చే సంతానముతో అనుబంధము అనుకూలత, సృజనాత్మకత పెరుగుతుంది పెరుగుతుంది, ఎదురుచూస్తున్న వర్తమానాలు దూర ప్రదేశాల నుంచి అందుకుంటారు. ఒక వార్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. వారం మధ్యలో అనవసర ఖర్చులు, వాగ్వాదములకు దూరంగా ఉండాలి.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

## డా. ఈడ్పుగంటి పద్మజారాణి

9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com




శోభా శెట్టి